శ్రీ ఎన్. వెంకటరావు (పొమ్మూరు) : అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టి నటువంటి యీ బిల్లును నేను బలపరుస్తూ కొన్ని మాచనలు చేయడలచుకొన్నాను. విన్నటి నుండి—ఎన్నికలు ప్రత్యక్షంగా ఉండాలా, పరోక్షంగా ఉండాలా, అధికారవికేంద్రీకరణలో ప్రెసిడెంట్స్‌కు హెచ్చుగా అధికారాలు ఇచ్చామా, లేదా — అన్న విషయాలగురించి చర్చలు జరుగుతున్నవి. అధికార వికేంద్రీకరణకు, గ్రామపంచాయితీరాజ్యానికి, ప్రజాస్వామిక పరిపాలనకు మనము పూనుకొన్నాము కాబట్టి ఆ దృష్ట్యా యీ సవరణలు మనం పరిశీలించినట్లయితే ముఖ్యమైన ప్రాతిపదికలలో కొంతలోపమే ఉన్నదని అనుకోవలసివస్తున్నది. ఈ సవరణ బిల్లుద్వారా అసలుచట్టంలో ఉన్న ముఖ్యమైన లోపాలను ఏమీ సవరించినట్లు కనపించటము లేదు — అధ్యక్షునికి ఉన్న అధికారాలుగాని, వారి పరిస్థితులు గాని ఏమాత్రం బాగుపడకపోగా స్టాండింగ్‌కమిటీలకు చైర్‌మన్‌గా కలెక్టర్‌నే ఉంచటం జరిగింది. విన్న మంత్రిగారు స్టాండింగ్‌కమిటీలకు చైర్‌మన్‌గా కలెక్టర్‌నే ఉంచటానికి గల కారణాలు చెప్పారు, వారు చెప్పిన కారణాలు అంత కన్‌విన్సింగ్‌గా లేవేమోనని పిస్తున్నది. కలెక్టర్ స్టాండింగ్ కమిటీలకు అధ్యక్షులుగా ఉన్నప్పుడే అధికారులందరిని సమీకరించటం సాధ్యమవుతుందని వారి సలహాలన్నీ పొడగట్టుకోటానికి సాధ్యం అవుతుందని. లేకపోతే సాధ్యం కాదని అనుకోవటం అంత సరైనది కాదు. జిల్లాపరిషత్ స్థాయి పంచాయితీసమితి స్థాయిరూప మనం పెంచుకోవలసిన అవసరం ఉంది. ఎగ్జిక్యూటివ్ ఫంక్షన్స్ అధ్యక్షునకు అప్పగించి జిల్లాపరిషత్ కార్యదర్శిగా కలెక్టర్‌ను అట్టేపెట్టి, కలెక్టరేట్‌ను రద్దుచేసివేసినప్పుడే అధికార వికేంద్రీకరణ కార్యక్రమం పరిపూర్తి అవుతుంది. ఇప్పుడే అన్ని అధికారాలు అధ్య

ఫునికి ఇవ్వటానికి అవకాశం లేకపోతే క్రమేపీ ఇవ్వటానికి మనం ప్రయత్నం చేయాలి. ఈ బిల్లులో అటువంటి అధికారాలు అధ్యక్షునికి ఇవ్వటానికి నాంది ఉన్నట్లు నాకు కనుపించటం లేదు. కలెక్టరుగారికి ఒకప్రక్కన ప్రిసైడ్‌చేయటానికి, రెండవప్రక్కన తీర్మానాలను సస్పెండ్‌చేయటానికి లేదా ఇండోపని చేయమని డైరక్ట్‌చేయటానికి అధికారాలు ఉన్నవి. జిల్లాపరిషత్‌వ్యవహారాలలో కలెక్టర్‌కు ఏమీ సంబంధం లేకుండా కేవలం సూపర్‌వైజ్ చేసేవాడుగా మాత్రమే అతడిని ఉంచాలి. జాయింట్ కలెక్టర్‌ను పరిషత్ సెక్రటరీగా పెట్టుకోవాలి. క్రమేణా, కొన్ని సంవత్సరాలకు అన్ని అధికారాలు జల్లాపరిషత్‌లకు సమితులకు హస్తగతం చేసే పరిస్థితులు మనం తీసుకురావాలి. అట్లాచేయటానికి పూనుకోవాలని నాసవి. డైరెక్ట్‌ఎలక్షన్స్ కావాలని అంటున్నాము. కనీసం గ్రామపంచాయితీ అధ్యక్షుణ్ణి అయినా డైరక్ట్‌ఎలక్షన్స్‌లో ప్రజలు ఎన్నుకొనే ఏర్పాటుచేస్తే బాగుంటుంది. ఆవిధంగా ఎన్నుకోబడిన గ్రామపంచాయితీ ప్రశిడెంట్సు అందరూ కలిసి సమితి ప్రెసిడెంట్‌ను ఎన్నుకొంటే బాగుంటుంది. అంచేగాని, గ్రామపంచాయతీ ప్రెసిడెంట్ కూడ ఇన్‌డైరెక్టు ఎలక్షన్సులో వచ్చి, తర్వాత మళ్ళీ ఇండైరెక్టు ఎలక్షన్సులోనే సమితి అధ్యక్షుడుగా రావటం అంత సబబు కాదేమోసనిపిస్తున్నది. జిల్లా పరిషత్‌లలో ఇండివిద్యువల్ మెంబర్సు ఉన్నారు. జిల్లాపరిషత్తులలో అందరూ కలిసి పరిశీలనలు జరిపి, విషయాలు చర్చించి, దానిపై సరియైన నిర్ణయాలు తీసుకోటానికి కావలసినటువంటి అవకాశాలు సభ్యులకు ఉన్నాయా అంటే, అటువంటి అవకాశాలు ఉన్నట్లు ఎక్కడా కనుపించదు. అసలు యీ చట్టంప్రకారం జిల్లాపరిషత్‌సభ్యుడు ఒక రికార్డుచూడటానికిగాని, ఒకవిషయం పరిశీలించటానికి కూడ హక్కులేకుండా ఉన్నాడు. మునిసిపాలిటీలలో కనీసం ఎజండాలో వచ్చిన సబ్‌జెక్ట్సుకు సంబంధించిన విషయాలు మూడు రోజుల ముందో, నాలుగు రోజుల ముందో సభ్యుల పరిశీలన కొరకు ఉంచుతారు. ఈ జిల్లాపరిషత్‌లలో అదికూడ లేదు. అందువల్ల జిల్లాపరిషత్‌లలో సభ్యులువచ్చి ఏమిచేయగలరు? ఏమీ తెలియకుండా సబ్‌జెక్ట్సు మీద తమ అభిప్రాయంచెప్పటం సభ్యులకు కష్టమే అవుతుంది. నేను గుంటూరు జిల్లా పరిషత్‌లో ఒక సబ్‌జెక్టు సందర్భంలో రికార్డు చూడాలి అని అడిగినపుడు అక్కడ ఉన్న సెక్రటరీగారు సభ్యులకు ఆ అధికారం లేదని చెప్పినారు. విషయం తెలియకుండా సభ్యులు సరైన నిర్ణయానికి ఎట్లా రావటానికి పూనుకోవాలో అర్థంకావటంలేదు. ప్రెసిడెంట్‌చేసినపనులు, కార్యదర్శిచేసిన పనులు తప్పులై విమర్శకు గురికావలసి వచ్చినసందర్భంలో వారుచేసిన పనులు, ఉద్యోగస్తులు వ్రాసినరిమార్కులు చూడాలంటే వీలుకలగకుండా ఉంది. ఉద్యోగులు ఏమివ్రాసియుంటారు అని మేము ఊహించుకోవాలితప్ప మాకు ఆ రికార్డు చూడటానికి అవకాశాలు లేవు. అందువల్ల సభ్యులకుకూడ inspection చేసే అధికారం దానిలో clear గా యివ్వాలని

మనవి చేస్తున్నాను. Standing Committees యొక్క decisions కూడ refuse చేయవచ్చు, reconsider చేయవచ్చునన్నారు. తెలంగాణాలో ఈచట్టం ప్రకారం ఏ జిల్లా పరిషత్ అయినా అమలు జరుపుతుందేమో గాని గుంటూరు జిల్లా పరిషత్‌లో మళ్ళీ Standing Committee కి పంపించాలని తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు దానిని అక్కడ ఉన్నటువంటి ఉద్యోగస్తులతో సంప్రదించి ఆ అధ్యక్షుడు rule out చేశాడు. అందువల్ల rules కూడ మనం ఖచ్చితమైన అక్షరాలతో వ్రాస్తే తప్ప అక్కడ జరుగుతుంది అని అనుకోటానికి వీలులేనటువంటి పరిస్థితి ఉన్నదని మనవి చేస్తున్నాను. M.L.As. అధ్యక్షులుగా ఉండకూడదనేది బాగానే ఉన్నది. M.L.As. అధ్యక్షులు అయ్యేటట్లయితే 15 రోజులలో రాజీనామా యివ్వాలనే clause బాగానేఉన్నది. ఇప్పుడువుంచే ఈ set up లో M.L.A. కు resign యిచ్చి సమితి అధ్యక్షులుగానో ఉపాధ్యక్షులుగానో ఉంటారనేటువంటిది నాకు ఎక్కడా కనబడడం లేదు. సమితిలో సభ్యులుగా voting right తో ఒకసమితికి మాత్రమే M. L. A ఉండవలసిన అవసరం ఏమిటో నాకు అర్థంకాలేదు. Voting right యిస్తే ఎందుకు choice తీసుకోవాలి. నా constituency లో 2, 3 సమితులు ఉన్నప్పుడు ప్రతి సమితిలో equal గా పాల్గొనే అవకాశం ఉండాలిగాని ఒక్కదానికే voting right ఉన్నది. తతిమ్మా వాటికి లేదని అనడం సరైనదికాదు. Constituency wise గా Blocks నిర్ణయించాలి. లేకపోతే అన్నిటిలో voting right యివ్వాలి. ఇచ్చినందువల్ల ఏమి నష్టంలేదు. M. L. As మాదిరిగానే co opted members కూడ Presidents గా ఉండకూడదనే పద్ధతి మంచిదే. Co-opted members సంఖ్య తగ్గించడమా, తగ్గించకపోవడమా అనేది వేరేవిషయం. ఇప్పుడు ఉండేటటువంటి నష్టాలను తీసివేయాలి అనేటట్లయితే వాళ్ళు ప్రత్యేకమైన పరిస్థితులలో voting right పుచ్చుకోడానికి అవకాశం యివ్వడం మంచిది. ఇప్పుడు 6 మాసాలకు మూడు మీటింగులకు రాకపోతే disqualification అన్నారు. Automatic restoration పెట్టారు. కనుక ఆ యిబ్బందులు చాలవరకు తీరుతాయి. కాని ఆ Executive Officer నుంచి ఒక registered letter ద్వారా నువ్వు ఈ meeting కు రాకపోయినట్లయితే membership పోతుంది అని చెప్పేటటువంటి పద్ధతి లేకపోయినట్లయితే కొన్ని నష్టాలు ఉన్నాయి. కనుక ఆటువంటిదికూడ చేయాలని మనవి చేస్తున్నాను. Qualified, disqualified అనేది District Munisif కు refer చేయడం అనే విషయంలో యిప్పుడు చేసిన సవరణవల్ల ఉపయోగం వాటిలో కనబడడంలేదు. అక్కడ ఉన్నటువంటి Executive Officer, అధికారంలో ఉండేటటువంటి వాళ్ళ ఆ member ను ignore చేసినప్పుడు యింకో member కోర్టుకు

వెళ్ళవలసిన అవసరం ఉండే provision. దాని లో నారు ఎక్కడా కనబడడంలేదు. అట్లా లేనందువల్ల అనేకచోట్ల మరచిపోయినవి కూడ ఉన్నాయి.

శ్రీ టి. కె. ఆర్. శర్మ (కర్నూలు): అధ్యక్ష : శాసిల్లును ప్రవేశపెడుతూ మంత్రి గారు చేసిన ఉపన్యాసం బ్రహ్మాండంగా, గంభీరంగా ఉన్నది. కాని బిల్లులో ఉండే provisions చూచినట్లయితే ఆ గాంభీర్యం ఆచరణలో అంతగా కన్పించడంలేదని భావిస్తున్నాను. ఇంతకుముందు మాట్లాడినువంటి మిత్రులు వెంకటరావుగారు చెప్పినారు. ఒక stage లో కూడ direct election, పంచాయతీ సమితులలోగాని, జిల్లాపరిషత్ లలోగాని ఉండడంలేదు. అది ముఖ్యోద్దేశ్యం. Select Committee లో మాట్లాడినప్పుడుకూడా ఈవిధంగా జరిగింది అని మంత్రిగారు చెప్పినారు. ఉండేది 40 మంది 50 మంది. వీళ్ళను డబ్బులు పెట్టి కొనే కొన్ని corrupt practices తో ఎన్నికలు జరగుతున్నాయి. కాబట్టి 50 నుంచి 500 చేసినంతమాత్రాన అది తగ్గుతుందా అని వారు చెప్పినారు. కాని, అది కాదు దానిలో ఉద్దేశ్యం. సమితి అధ్యక్షులు గ్రామసభ్యులచేతనైనా ఎన్నుకోబడాలి. అన్ని సమితులలో ఉండే అందరు సభ్యులద్వారా జిల్లాపరిషత్ Chairman ఎన్నుకోబడాలి, కనిష్టంఅంటే పంచాయతీ సభ్యుడు అయినా direct గా ఎన్నుకోబడుతాడు. పంచాయతీ president గా ఎన్నుకోబడేవాడు గ్రామపంచాయితీలో ఉండే సభ్యులద్వారా ఎన్నుకోబడినప్పుడు సమితి అధ్యక్షుని ఎన్నుకోవడంలో, కనిష్టం ప్రజలు అధ్యక్షుని ఎన్నుకొనేదానికి ఒకస్థాయిలోనే indirect election ఉండగలుగుతుంది. ఒకస్థాయిలోనైనా ప్రజలందరికి direct గా ఎన్నికలలో partake చేయడానికి అవకాశం కల్పించేటటువంటి సూత్రాన్ని దృష్టిలోపెట్టుకొని ఆ సూచన మిత్రులంతా చేశారు గాని మంత్రిగారు చెప్పినట్లు 50 మందికి పంపకం అయ్యేటటువంటి డబ్బు 500 మందికి పంపకం కాగలుగుతుందా దృష్టితో చేసినది కాదు. Electorate పెద్దగా పెరిగేకొద్దీ corrupt practices చాలమటుకు తగ్గుతాయనేది అందరి అనుభవంలో ఉండేదే. హెచ్చించినంతమాత్రాన ఇది ఎక్కువ అవుతుందనే దృష్టి ప్రభుత్వానికి ఉండడం మంచిదికాదని నేను అభిప్రాయపడుతున్నాను. పైగా ఈనాడు మహారాష్ట్రలో ఉన్న చట్టాన్నిగురించికూడా మంత్రిగారు ప్రస్తావించినారు. దానిలోనివి చాలా బాగా ఉన్నాయని చాలమంది ఇక్కడ ఉండేసభ్యులు అభిప్రాయపడుతున్నారు. Direct election లో కూడా జిల్లాపరిషత్ 35 వేల జనాభా basis మీద ఒక్కొక్కరు సభ్యుడు ఎన్నుకోబడడం, ఆ సభ్యులే పంచాయతీసమితుల అధ్యక్షులందరు, వీళ్లుగాక కొంతమంది అవసరమైన వాళ్ళకు తగిన ప్రాతినిధ్యంలేని వాళ్ళకు ప్రాతినిధ్యం యివ్వడం వీళ్ళందరితో జిల్లాపరిషత్తులు ఏర్పాటు కావడం అనేది చాల progressive పద్ధతి అని అందరు అభిప్రాయ పడుతున్నారు

కాని దానిని అమలుజరుపడానికి ఎందుకు వీలుపడదో మంత్రిగారు వివరంగా మనకు చెప్పలేదు. ఇదిగాక Select Committee లో ఒప్పుకున్నటువంటివి రెండుమూడు తీసుకురావడానికి వీలుపడలేదు అని చెప్పారు. వీలు పడకపోయినప్పటికి, వాటిలో నుంచి ఒకటి రెండు సుహృద్భావంగా పరిశీలిస్తున్నాము అనికూడ ఇప్పుడు చెప్పారు. Standing Committee లో teachers' constituency నుంచి ఎన్నుకోబడిన M. L C. లను Education Standing Committee లో ex-officio members గా ఉండడానికి Select Committee లో ఏకగ్రీవంగా ఆమోదించబడినట్లు తెలియపరచబడింది. దానిని అంగీకరించి గవర్నమెంటు అమెండ్‌మెంట్ తీసుకు రాగలదని నేను ఆశిస్తున్నాను. Standing Committee లో కాల పరిమితి కూడ 5 సంవత్సరములు గాక 2½ సంవత్సరానికి తగ్గించడానికి వారు Select-Committee లో ఒప్పుకున్నట్లు మన report లో ఉన్నది. అదికూడ తప్పకుండా వారు Government amendment లో తీసుకు వస్తారని భావిస్తున్నాము. Proportional representation గురించి మిత్రులు చెప్పారు. దానిని సౌహార్ద్రంగా పరిశీలిస్తున్నాము. ఆ విషయంలో కూడ amendment తీసుకు వస్తాము అనే ధోరణిలో మంత్రిగారు చెప్పడం సంతోషించదగింది. ఈనాడు తెచ్చినటువంటి జిల్లా పరిషత్ పంచాయితీ సమితి బిల్లులో radical గా చాలా మార్పులు తీసుకు వచ్చాము అని చెప్పారు. కాని తెచ్చిన మార్పులు అంతా అసెంబ్లీ మెంబర్లు - లెజిస్లేటర్సు - దీనిలో అధ్యక్షులుగా ఉండవలెనా, ఉండకూడదా అనేది radical గా తెచ్చిన మార్పుగా మాకేమి బోధ పడటంలేదు. పరిపాలనను వికేంద్రీకరణ చేసి ప్రజలకు సన్నిహితంగా వారికి ఈ అధికారాన్ని అందజేయగలిగే పద్ధతిలో ఈ బిల్లును సవరించినామా అని చూచినట్లయితే అదేమీ కనబడడంలేదు. ఆచరణలో మనకు ఉండే అనుభవాలనుబట్టి చూచినట్లయితే Block level లో Block Development Officer క్రిందఉండే extension officers, మిగతా officers యొక్క కార్య కలాపాలు మనం పరిశీలించినట్లయితే ఒక officer కైన multiple control ఏర్పడి పోయింది. అతను B.D.O. కు బాధ్యత కలిగి ఉంటాడు. పంచాయితీ సమితి అధ్యక్షునికి అతనిపైన control ఉంటుంది. Department control ఉంటుంది. అదిగాక కలెక్టరుకు అతనిమీద control ఉంటుంది. ఈ విధంగా ఒక్కొక్క అధికారిమీద multiple control system ఉంటున్నది. Multiple control system పోకపోయినట్లయితే సమితులు non-officials చేయ గలిగినటువంటిది ఏమిఉండదు. Agricultural Extension officer ను ఏమిజేస్తున్నావు అంటే "మా B. D. O. గారి పద్ధతిని చేయడానికి వీలుకాదు" అని చెప్పినట్లయితే సమితి అధ్యక్షుడు చేసే పనిఏమి ఉండదు. ఇదేవిధంగా ఈ

అధికార వికేంద్రీకరణ అనేదానిలో radical గా మార్పులు తీసుకు రాదలచుకుంటే సంపూర్ణాధికారాలు సమితికి యివ్వగలిగి అధికారులందరిని ఆన్నికార్యకలాపాలు సమితి చేతులలో పెట్టి సమితులద్వారా చేయించగలిగితే బాగా ఉంటుంది అట్లా కాకుండా ఈ విధంగా యితరమైన controls ఆక్కడ ఉండే అధికారులమీద ఉంచినట్లయితే కలిగేటటువంటి ప్రమాదం అక్కడ ఎంతైనా ఉంటుంది. ఈ నాడు దానిని మార్చవలసిన అవసరం చాలా ఉంది.

ఈ సవరణలను తీసుకువచ్చే ముందు ప్రభుత్వం యీ విషయాలేవీ దృష్టిలో పెట్టుకోనందుకు నా విచారాన్ని తెలియజేస్తూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. పిచ్చయ్య : అధ్యక్షమహాశయా! ఈనాడు దేశంలో పరిపాలన సాగిస్తున్న వారు తమయొక్క లక్ష్యం సోషలిస్టుతరహా సమాజమని, ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానం అమలుపరచడంద్వారా సమాజంలో సాంఘిక, ఆర్థిక అసమానతను రూపుమాపుతామని చెబుతున్నారు. ఇంతకుగాను యీనాడు పంచాయితీ సమితులు, జిల్లాపరిషత్తులు ఎన్నో గురుతరమైన బాధ్యతలు నిర్వహించవలసివుంది. ఈ సమయంలో మంత్రిగారు సవరణల రూపములో తీసుకువచ్చిన అంశాలను జాగ్రత్తగా పరిశీలించవలసి వున్నది. నిన్న శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ పంచాయితీరాజ్‌పై శ్రీ ఆర్. కె. పటేల్‌గారు వెలిబుచ్చిన అభిప్రాయాల్ని తెలియజేశారు. ప్రభుత్వం ప్రచారంచేసే లక్ష్యాలను సాధించడానికి యీనాడు పంచాయితీ సమితులు, జిల్లాపరిషత్తులు ఎంతో ప్రముఖమైన బాధ్యతలు నిర్వహించవలసి వున్నది. అంచేగాక, యీ కార్యక్రమాలు అమలుపరచడానికి గాను కొత్తరక్తాన్నికూడా యిందులో ప్రవేశపెట్టవలసిన అవసరం ఎంతయినా వున్నదని మనవి చేస్తున్నాను, డైరెక్టు ఎలక్షన్స్‌గూర్చి మంత్రిగారు చెప్పారు. ఇప్పటికే కరప్షన్ ఎక్కువగా వున్నది, అధ్యక్షులు 20, 30 వేలకు అమ్ముడుపోతున్నారు. దీనివలన యింకా ఎక్కువగా అది పెరుగుతుంది అన్నారు. అది వాస్తవమైన విషయం కాదని మనవి చేస్తున్నాను. ఎక్కడో ఒకచోట అటువంటి పరిస్థితి వున్నదని మొత్తం దేశమంతా ఆ విధంగా వున్నదనుకోడానికి వీలులేదని మనవి చేస్తున్నాను. ఇంకా ఓటర్సులో నీతి నిజాయితీ వున్నాయి. అందువలన ఆ వాదనలో పస ఏమాత్రం లేదని మరొకసారి మనవి జేస్తున్నాను. సోషలిస్టుసమాజ నిర్మాణం, ప్రభుత్వం తన ధ్యేయంగా చెబుతున్నది. దానివైపు సమాజాన్ని నడిపించుకుంటూ వెళ్ళడానికి సమర్థవంతమైన నాయకత్వం ఎంతో అవసరం, డైరెక్టు ఎలక్షన్సు పద్ధతిని మహారాష్ట్ర ప్రభుత్వం అమలు జరిపింది. అక్కడ వున్నదికూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అనే విషయం మనం మరచిపోకూడదు, మరి ఇక్కడ వున్న ప్రభుత్వం మాత్రం దానిని ఎందుకు ఒప్పుకొనడంలేదో అర్థంకావడంలేదు. ఒకవేళ డైరెక్టు ఎలక్షన్సుకు ప్రభుత్వం ఒప్పుకోకపోతే అందుకు alternative proposals కూడా సూచించడం దరిగింది. వాటినైనా ప్రభుత్వం ఒప్పుకుంటే బాగుంటుందని మనవి

చేస్తున్నాను. శాసనసభ్యులకు అక్కడ 1964 నుండి అయినా ఓటింగుహక్కు యివ్వడానికి ప్రయత్నించవలసినదిగా కోరుతున్నాను.

(శ్రీ వి. వి. కృష్ణంరాజుబహదూర్ (తుని): అధ్యక్షా, మన ప్లానింగ్ శాఖామాత్యులు తీసుకువచ్చిన మార్పులన్నింటినీ నేను సంతోషంగా ఆమోదిస్తున్నాను. ఎకిపాలనా వికేంద్రీకరణకు మనం ప్రయత్నం చేస్తున్నాం. దీనికి సంబంధించే 1959 అక్టోబరు 14 వ తేదీన మనం ఒక శాసనం చేసుకున్నాం. తరువాత పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తుల ఏర్పాటు చేసుకున్నాం. ఈ సమయంలో మనకు కలిగిన అనుభవాలను దృష్టిలో వుంచుకుని ప్రభుత్వం యిప్పుడు తిరిగి కొన్ని మార్పులను తీసుకురావడం జరుగుతున్నది. కొన్నిసమితులలో, పరిషత్తులలో జరుగుతున్న విషయాలను గమనించండి. వరుసగా మూడు సమావేశాలకు రాకపోతే వారు పనికిరారని చెబుతున్నారు. కొన్ని ప్రాంతాలలో బుద్ధిపూర్వకంగా మెంబర్సుకు నోటీసులు అందనివ్వని పరిస్థితులుకూడా వున్నాయి. దీనికి అనుకూలమైన మార్పును యిప్పుడు చేసుకుంటున్నాము. ఈ సమయంలో ఎన్నికల విధానాన్ని గూర్చి ఒక విషయం తమ ద్వారా తెలియజేస్తాను.

ఢిల్లీలోని ప్రజాప్రతినిధుల సభకు డైరెక్టు ఎన్నికలు జరుగుతున్నాయి. శాసన సభలకు డైరెక్టు ఎన్నికలు జరుగుతున్నాయి. గ్రామస్థాయిలో వుండే పంచాయితీ ఎన్నికలు డైరెక్టుగా జరుగుతున్నాయి. నిజం చెప్పుకోవాలంటే గత రెండుమూడు ఎన్నికలలోను విరక్షదాస్యులైన అమాయిక ప్రజలను చేవట్టుకోవడంలో గ్రామాలలో అనేకమైన విపత్కర పరిస్థితు లేర్పడ్డాయని మనందరకూ తెలుసు. ఎవ్వరూ కాదనలేరు. ఎలక్షనులన్న తరువాత పార్టీలు, కక్షలు, ఖూనీలు, రాయిటింగ్స్ జరుగుతూ వుంటాయి. ప్రభుత్వం ఎంత జాగ్రతగా సద్భావంతో సమన్వయం చేకూర్చడానికి ప్రయత్నం చేస్తున్నప్పటికీ ప్రాంతీయంగావుండే విభిన్న దృక్పథాలవల్ల ఎగాదాలు పస్తున్నవి. దేశంలో మాటికి 70 మంది అయినా చదువుకున్నవారుగా వున్నప్పుడు, వారు యిది నా దేశం, నా సమాజం, నా బాధ్యత అని గుర్తింపగలిగినప్పుడు, దేశ ఆర్థిక స్థోమత పెరుగుతూ, ప్రజావాత్మకమైన పరిపాలనవున్నప్పుడు యిటువంటి ఎన్ని డైరెక్టు ఎలక్షనులు జరిపినా తప్పులేదు. గత ఎలక్షనులలోను అనేక చిక్కులు, అడ్డంకులు ప్రజలలో ఏర్పడ్డాయి. ఇట్టి పరిస్థితులలో డైరెక్టు ఎన్నికలు కావాలని కోరడం సరైనదికాదు. ఇది సైమకాదు, సమంచితం కాదు అని సోదర సభ్యులకు మనవి చేస్తున్నాను.

అనుసూచిత జాతులవారికి సమితులలోను, పరిషత్తులలోను ప్రాధాన్యత క్రమంగా లేదని కొంతమంది చెబుతున్నారు. రాజ్యాంగంలో ప్రాధాన్యత చూపించడమేగాకుండా, రాష్ట్ర స్థాయిలో యీ రెండు జాతులవారికి ఆర్థిక, సాంఘిక, రాజకీయ-అన్ని రంగాలలోను అభివృద్ధికోసం అన్ని సౌకర్యాలు కలిగిస్తున్నాము. కమిటీలలో కనీసం [illegible] చెప్పారు. ఎక్సు-ఆఫీషియో మెంబర్లుగా వుండి స్టాండింగ్సు కమిటీలో [illegible]

మెంబర్‌షిప్ వద్దు అంటే సీజెస్ ఇవి మెంబర్ ఆఫ్ ది పంచాయతిసమితి అనిఅంటున్నారు. కాని ఇది అందరికీ అన్వయించదని నేననుకొంటున్నాను, అది చాల సమంజసంగా వుందని నేను ఉద్దేశపడుతున్నాను. దానిని నేను బలపరుస్తున్నాను.

ఈ నాడు శాసనసభ్యులకు ఓటింగు అధికారం యిచ్చారన్నారు. ఒక శాసనసభ్యుడు తన నియోజకవర్గంలో అన్ని సమితులలోను ప్రెసిడెంటుగా వున్నప్పుడే ఎంతో అవకాశం కల్గుతుంది లేక ఏదోఒక సమితిలో ఎంతో ఆసక్తిని చూపి నియోజకవర్గంలో జరిగే కార్యకలాపాలనన్నిం చేసుకొని తన ఎనిని నిర్వహించడానికి అవకాశం వుండదని మనవి చేస్తున్నాను. సమితులకు, పరిషత్తులకు శాసనసభ్యులను, ఎం. పి లను ప్రెసిడెంట్సుగాను, చైర్మనులుగాను వుంచి పోగోడని అగ్రస్థాయినుంచి వచ్చిన సూచనను పురస్కరించుకొని చేసినది చాల సమంజసంగా వున్నది. వికేంద్రీకరణ అన్నప్పుడు పరిపాలనలో బాధ్యత అందిటా గుర్తించి నిర్వహించాలన్నప్పుడు ఒక్క శాసనసభ్యుడే ప్రెసిడెంటుగాను, చైర్మనుగాను వుండకుండా ఇతర యువకులకు అవకాశం యివ్వడానికి వీలుకలుగజేయడం చాలమంచిది. ప్రభుత్వం ఇకముందు జరుగబోయే కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని శ్రద్ధతో యీ సవరణ తెచ్చింది. కాబట్టి సోదర సభ్యులంతా దీనిని ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

ఇప్పుడు మన రాష్ట్రంలో 448 బ్లాక్సు వున్నాయి వాటిలో 377 సమితులున్నాయి, 15,053 పంచాయిలీలున్నాయి. వీటికి డైరక్టు ఎన్నికలు వుండాలని కోరడం న్యాయంకాదని సబబుకాదని మనవిచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. వెంకటరెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు తెచ్చిన సవరణబిల్లును బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను. లెజిస్లేటర్స్ సమితి ప్రెసిడెంట్లుగాను, జిల్లా పరిషత్ చైర్మలుగాను వుండకూడదని తెచ్చిన సవరణ చాల మంచిది. సమితి ప్రెసిడెంటుగానూ ఎం. ఎల్. ఎ. గాను వుంటూ — రెండు బాధ్యతలు నిర్వహించలేము అనేదానిలో నేను ఏకీభవించలేకపోయినప్పటికీ, ఒకరిలోనే అన్ని అధికారాలు పెంచడంకంటె మరి కొందరి అవకాశం యివ్వాలనటం బాగానే వుంటుంది. ఇతరులకు కూడా సంతృప్తికరంగా వుంటుంది ప్రజలు కోరితే, ఎం. ఎల్. ఎ. గా వున్నవారు, తాము సమితి ప్రసిడెంట్లుగా వుంటే ఎక్కువ పని చేయగల్గుతామనుకుంటె ఎం. ఎల్. ఎ. చెదనికి రిజైను చేయవచ్చు. జిల్లా పరిషత్తులలో యిటువంటిది ఇదివరకు లేకుండెను. క్లాజు 22 లో జిల్లా పరిషత్తులలో ఎం. ఎల్. ఎ. లు రాజీనామా యివ్వడానికి అవకాశం యిచ్చారు. ఇది చాల ఉదాత్తంగా వుందని చెప్పవలసి వుంటుంది. పంచాయితీబోర్డు ప్రసిడెంటు సమితి ప్రసిడెంటు అయి తరువాత, సమితి మెంబరు అవుతాడు కాబట్టి పంచాయితీబోర్డు ప్రసిడెంట్‌షిప్ పోతుంది ఆ తరువాత అతను సమితి మెంబరుగా కంటిన్యూ అవుతాడు అన్నారు. But cessa-

tion shall not in any way affect his continuance as member of the Zilla Parishad, Panchayat Samithi or Town Committee. కాన్ఫిడెన్స్ లేకనో, ఎందువల్లనో సమితి ప్రసిడెంటు పదవినుంచి తగ్గిపోవలసి వస్తే సమితి మెంబరుగా కంటిన్యూ అవుతాడా? పంచాయితీబోర్డులో ప్రసిడెంటుగా అవుతాడా, లేక అదే సమితిలో మెంబరుగా వుంటాడా? ఇది సరిగా తేలడంలేదు. స్టాండింగు కమిటీ విషయం ఆంధ్రోని రెడ్డిగారు చెప్పారు. క్లాజు 10 లో స్టాండింగు కమిటీకి రిజైన్ చేసినా సమితి సభ్యత్వం పోతుందని చెప్పారు. దీనివల్ల చాల నష్టం వాటిల్లుతుంది. సమితిలో వుంటేనే ఎక్కువ కృషిచేయగలుగుతాను, స్టాండింగు కమిటీలో అట్టి అవకాశం లేదు అనుకుంటే రిజైన్ చేయడానికి అవకాశం యిస్తేనేమంచిదని నా అభిప్రాయం మంత్రిగారు దయచేసి దీనిని మళ్ళా ఆలోచిస్తారని ఆశిస్తున్నాను. సమితి ప్రసిడెంటుగాని, జిల్లాపరిషత్తు చైర్మను గాని ఎవరినైనా మీటింగులకు ఆహ్వానించవచ్చునన్నారు. మంచి సలహాలు తీసుకోడానికి అవకాశం ఉంటుందని యిట్లా చేస్తే చేసివుండవచ్చుగాని యిదిలేనిపోని అపోహలకు దారి తీస్తుందని నేననుకుంటున్నాను. అట్లా ప్రొవిజను లేకపోయినా, పంచాయతీ సమితి ప్రసిడెంటు, జిల్లాపరిషత్తు చైర్మను కూడ అట్టి సలహాలు పొందడానికి అవకాశం వుంటుంది కాబట్టి ప్రత్యేకించి ఇట్టి అవకాశం యివ్వవసక్కరలేదు. టి. ఎ. లు మున్నగువాటి విషయంలో అపోహలకు దారితీస్తుంది కాబట్టి ఇది లేకపోతేనే బాగుంటుందని మేము దృఢంగా అభిప్రాయపడుతున్నాము. మూడు మాసాలలో సమితి మీటింగుగాని, పరిషత్తునమావేశం గాని జరపకపోతే వారివారి పదవులు పోతాయని క్లాజు 15, 28 లలో వున్నది. ఇది చాల కఠినంగా ఉన్నట్లున్నది. పంచాయతీబోర్డులలో ఎగ్జిక్యూటివ్ అధారిటీ ప్రసిడెంటు కాబట్టి విహీతకాలంలో మీటింగు జరపకపోతే ప్రసిడెంటు పదవినుంచి తొలగింపబడుతాడు అంటే అర్థం వుంటుంది కాని యిక్కడ సమితికి బి. డి. ఓ. ఎగ్జిక్యూటివ్ అధారిటీగాను, పరిషత్తుకు వేరే ఎగ్జిక్యూటివ్ అధారిటీ వున్నారు కాబట్టి యీ భారం సమితి ప్రసిడెంటుమీదగాని, పరిషత్తు చైర్మనుమీదగాని వేయడం మంచిదికాదని భావిస్తున్నాను.

తరువాత సమితి బడ్జెట్టు approve చేయని పక్షంలో చేయవలసిన దానిపై క్లాజు 18 కల్పించారు. బడ్జెటును బి. డి. ఓ. కలెక్టరు పంపుతారు. కలెక్టరు modification లోనో లేకుండానో జిల్లాపరిషత్తుకు సమర్పిస్తారు — — which shall thereupon approve the budget అన్నారు. ఆవిధంగా ఏమీమార్పులుచేయకుండా approve చేయాలని చెప్పడం బాగాలేదు. జిల్లాపరిషత్తుకు మార్పులు ఏవైనా చేయడానికి అవకాశం ఇస్తే మంచిదనుకుంటాను. అక్కడ కూడా రాజకీయాలు play చేస్తారు అనుకుంటారా కలెక్టరుకే తగిన మార్పులు చేసే అధికారం ఇవ్వవచ్చు. ఫైనల్‌గా పాస్ చేసేటానికి ఎటువంటి అధికారంఇవ్వకుండా, జిల్లాపరిషత్తు shall approve అనడంలో

కలెక్టరుకే final అధికారం ఇచ్చినా బాగుంటుందని అనుకుంటున్నాను. సమితిప్రసిడెంటు ఎలక్షనులో corruption ఉంటోంది. డైరెక్టు ఎలక్షన్లు జరిపితే బాగుంటుంది. అని చాలామంది చెప్పారు. అది మేలేమో అనిపిస్తోంది. అందుకే కొంత ప్రయత్నం చేస్తారు. క్లాజు 32 లో క్రొత్తగా 61-A సెక్షను కలిపి ఎన్నికలలో corrupt practices జరిగితే శిక్షించే అవకాశం కల్పించారు. అది మంచిదే. డైరెక్టుఎన్నికలు జరిపితేనే బాగుంటుందని అనుకుంటున్నాను. Supercession కాని dissolution కాని అయిన తరువాత సమితి సభ్యత్వం అందరికి రద్దుఅయిన తరువాత పంచాయితీ ప్రసిడెంటు లుగా కూడా రద్దు అవుతారని భావిస్తున్నాను. వేరే విధంగా అయితే clarify చేయాలని కోరుతున్నాను. సమితికి దాకీ ఉండే loans వసూలు చేయడానికి కష్టంగా ఉంటోంది. క్లాజు 35 లో arrears of Land Revenue క్రింద treat చేసే పద్ధతివల్ల నిర్దుష్టంగా వసూలు జరుగుతుంది. వాటి ఎన్నికల విషయంలో సివిల్‌కోర్టులు కల్పించకుని ఎన్నికలు అవడం మొదలైన పనులుచేసే అవకాశం లేకుండా చేసారు.

శ్రీ జి. ఎన్. వట్టాభిరెడ్డి (వేపంజరి) : అధ్యక్ష, మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ సవరణబిల్లును నేను బలపరుస్తున్నాను. శాసనసభ్యులు, M. L. Cs తమపు సంబంధించిన areas లో ఏదో ఒక సమితిలో మాత్రం వోటింగు అధికారం కలిగి ఉంటారని అన్నారు. అటువంటివి రెండు ఉన్నపుడు అందులో ఒక్కచోట తీసుకుంటే పక్షపాతంగా ఉంటుందని, ఉంటేరెంటిలోను వోటింగుహక్కు ఉండాలని, లేకపోతేరెంటిలోను తీసివేయాలని నా అభిప్రాయం. Co-option జరిగే రోజునే ప్రసిడెంటు, వైస్‌ప్రసిడెంటుని ఎన్నిక జరగాలని అనడంమంచిదే. దానివల్లమెంబర్లను దూరంగా పెట్టడం మొదలైనవి జరుగకుండా ఉంటాయని నా అభిప్రాయం. సమితి సభ్యుడుగా సమితికి ఏదైనా dues ఉంటే specific గా ఏదైనా చెబితే బాగుంటుందని నా అభిప్రాయం. ఎవరు loans తీసినా తంతులుమీద కట్టాలి. 30 రోజులలోనో, 3 నెలలలో specific గా clause పెడితే బాగుంటుందని నాఅభిప్రాయం. సమితి అధ్యక్షుడు మూడు నెలలకు ఒకసారి అయిన సమితి సమావేశం జరపకపోతే సమితి presidentship పోతుందని అన్నారు. అది మంచిదే, స్టాన్‌డింగ్ కమిటీలవిషయంలో ఆవిధంగా ఎందుకుచెప్పలేదో నాకు ఆర్థం కావడంలేదు. సెక్షనులో ఏదెనుసెలలకు ఒక సారో స్టాన్‌డింగ్ కమిటీలను సమావేశపరచాలని లేకపోతే chairmanship పోతుందని ఎందుకు చెప్పలేదో తెలియడంలేదు. కలెక్టర్లు అనేక పనులలో ఉండడంవల్ల స్టాన్‌డింగ్ కమిటీలను సమావేశపరచడంలో మూడునెలలు మించిన సందర్భాలున్నాయి. ఒకమీటింగు లోనే 100, 150 సబ్జక్టులను పెట్టిన సందర్భాలున్నాయి. వాటి విషయంలో కూడా specific గా ఒక time నిర్ణయిస్తే బాగుంటుందని నా అభిప్రాయం. సమితులలో 500 జనాభావున్న పంచాయతీ

లున్నాయి; 5000 జనాభావున్న పంచాయతీలున్నాయి. వాటి విషయంలో సరియైన ప్రాతిపదిక కనిపించడంలేదు, 500 జనాభా ఉన్నవారికి 5000 జనాభావున్న పంచాయతీకంటే ఎక్కువ అవకాశాలుండే వీలున్నది. వీటిలోసమానమైన ప్రాతిపదిక వచ్చేట్లు delegates సంఖ్యను పెంచడమో, ఏదైనా ఆలోచనచేస్తే బాగుంటుందని మనవి చేస్తూవిరమిస్తున్నాను.

శ్రీ పి. బాపయ్య : (తిరువూరు) అధ్యక్ష, ప్రణాళికా శాఖామంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును నేను సమర్థిస్తున్నాను. మూడు సంవత్సరాల పంచాయితీ రాజ్య అనుభవాన్నిబట్టి ఈ సవరణలు తీసుకువచ్చారని అనుకుంటున్నాను. ఇదివరకు మూడుసంవత్సరాలు గడువు కాకుండా అయిదు సంవత్సరాలవరకు పెంచడం చాలామంచిది. మూడు సంవత్సరాలు అనడంతోనే వెంటవెంటనే ఎలక్షన్లు జరగడం వీలుమితికూడా చేయవలసినవి చేయాలమకున్న పనులు చేయలేకపోవడం జరుగుతోంది, పార్లమెంటుకు శాసనసభలకు అయిదు సంవత్సరాల పరిమితి పెట్టుకున్నాము. కాబట్టి వీటి విషయంలో కూడా అట్లాగే పెట్టడం చాలా మంచిది. ఇదివరకు శాసనసభ్యులు కాని పార్లమెంటు సభ్యులు కాని పంచాయితీ సమితికి కాని జిల్లాపరిషత్తుకు కాని అధ్యక్షులుగాఉండే అవకాశంఉంది. అందువల్ల చాలా భాగం పనికుంటుపడుతోందని నా అభిప్రాయం. పార్లమెంటుసభ్యులు జిల్లాపరిషత్తు అధ్యక్షులుగా ఉన్నారంటే వారు చాలాకాలం ఢిల్లీలోనే ఉండవలసి రావడంవల్ల సరిగ్గా కార్యక్రమాలను జరుపలేకపోవడం వియోజకవర్గాలకు వెళ్ళలేకపోవడం ఈ విధంగా జరుగుతున్నలోపం ఉంది. అది తీసివేశారు. ఇది మంచి విషయం. ఇప్పుడున్నవారిని 1964 వెప్టెంబరువరకు ఉంచారు కాని, ఇప్పటినుంచే ఇది అమలులోకివస్తే ఎక్కువ మేలుగా ఉండేది. డైరెక్టు ఎలక్షన్ల విషయమై చాలామంది విమర్శలు చేస్తున్నారు, మహారాష్ట్రంలో పెట్టారు, లాభప్రదంగా ఉంటుంది అంటున్నారు. పంచాయితీలకు, పార్లమెంటుకు, శాసనసభలకు డైరెక్టు ఎలక్షన్లు చేమకుంటున్నాము. మధ్యమండే సమితులకు పరిషత్తులకు కూడా డైరెక్టుఎలక్షన్లు పెట్టుకున్నామంటే ఎప్పుడూ ఎలక్షన్లతోనే విండిపోవలసిఉంటుంది. Indirect election వల్ల corruption ఎక్కువ అవుతోంది అంటున్నారు. డైరెక్టు ఎలక్షన్లవల్ల మాత్రం ఎక్కువకాదనుకుంటుటకేమీలేదు. కనీసం ప్రెసిడెంట్లవరకైనా డైరెక్టు ఎలక్షన్లుపెట్టి మిగిలినవాటికి indirect elections జరుపవచ్చునంటున్నారు. గ్రామ పంచాయితీల విషయంలో ఇదివరకు మనకు అనుభవం ఉంది. ప్రెసిడెంటును డైరక్టు ఎన్నికద్వారా ఎన్నుకుని సభ్యులతో సంబంధం లేకుండా ఉండే పద్ధతిని ఇదవరలో పెట్టుకున్నాము. ప్రెసిడెంటుకు, సభ్యులకు మధ్య ఎట్టి సంబంధం లేకపోవడంవల్ల పరిపాలన సక్రమంగా జరక్కపోవడంవల్ల అది సరిగాదని తీసివేసి మరల సభ్యులలో మంచి ప్రెసిడెంటును ఎన్నుకునే పద్ధతిని పెట్టుకున్నాము. ప్రెసిడెంటును డైరక్టుగా ఎన్నుకోవడం వల్ల సభ్యులతో సంబంధం లేకపోవడంవల్ల పని జరుగుట కష్టంగా ఉంటుంది కాబట్టి ప్రెసిడెంట

పరిస్థితియే బాగుంటుందని వా అభిప్రాయం, స్టాన్‌డింగ్ కమిటీలకు రిజిగ్నేషన్ ఇచ్చినా సభ్యులుగా ఉండకపోయినా పంచాయితీ సమితిలోకాని, జిల్లా పరిషత్తులోగాని సభ్యత్వం పోతుందని అన్నారు. కొన్నిచోట్ల అందరు సభ్యులు స్టాన్‌డింగ్ కమిటీలలో సభ్యులుగా ఉండటానికి వీలులేని పరిస్థితులున్నాయి. గుంటూరువంటి పెద్ద జిల్లాలలో అలాంటి అవకాశం లేదు. అక్కడ proportional representation లేకపోయినా ఉండటానికి అవకాశంలేదు అన్నారు.

Standing Committee సమావేశాలు frequent గా జరుగుతూ ఉంటాయి. ఒక సభ్యునికి యిష్టం లేకపోయినా, ఉండడానికి అవకాశం లేకపోయినా రిజిగ్నేషను యిస్తే సంతోషం. ఇంకొకరికి ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. అది ఒప్పుకుంటే బాగుంటుంది. Standing Committee లో వుండుటకు యిష్టంలేకపోయినంత మాత్రంచేత పరిషత్తులోగాని సమితిలోగాని సభ్యత్వం పోతుంది అంటే అది చాలవిచారకరం. ఆ విషయంలో మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. ఇదివరకు పంచాయతీ సమితికి ఎన్నుకొనబడిన అధ్యక్షుడు సమితివి, పంచాయతిబోర్డును రెండూ చూస్తూ ఉండేవాడు. అందుచేత అతడు ఊరిలో లేనప్పుడు గుమాస్తాలు చూడడంవల్ల గ్రామానికి చాలా నష్టం కలుగుతోంది. అట్లాకాకుండా యీ సవరణలో పంచాయితీబోర్డుకి మరల అధ్యక్షుని ఎన్నుకోవడం పెట్టారు. అది సంతోషించదగిన విషయం. అంతమాత్రాన సభ్యత్వం పోకుండా ఉంచడం వరియైన విషయం. అది నాకు సంతోషముగా ఉన్నది. పంచాయతీ సమితి మీటింగుకిగాని జిల్లాపరిషత్తు మీటింగుకిగాని అధ్యక్షుడు కొందరిని ప్రత్యేకంగా ఆహ్వానించవచ్చునని 44 (e) లో ఉంది. దానివల్ల నష్టమవుతుంది. ఎవరిని పిలవాలో, ఎంతమందిని పిలవాలో కూడ స్పష్టంగా లేదు. సంఖ్య లేకుండ పిలవ వచ్చునంటే పరిపాలనా వ్యవహారంలో చిక్కుగా ఉంటుంది. దానిని గురించి మంత్రిగారు ప్రత్యేకంగా ఆలోచించాలని కోరుతున్నాము. పంచాయితీ సమితి మూవర్‌షీడ్ అయినప్పుడు గ్రామపంచాయతీలో అధ్యక్షస్థానం పోతుందంటే చాల విపరీతమైన విషయం. ఏ కారణంచేతనైనా సమితి మూవర్‌షీడ్ కావచ్చు. అంతమాత్రంచేత పంచాయతీ అధ్యక్షస్థానం పోకుండా ఉండాలి. అది పోతుందో లేదో సరిగా లేదుకాబట్టి దానిని మంత్రిగారు clarify చేయాలని తమద్వారా కోరుతున్నాము. లెజిస్లేటర్లు ప్రతి నియోజకవర్గంలో కనీసం రెండు సమితులైనా ఉంటాయి కనుక దానిలో ఏదో ఒక సమితివి choose చేసుకుని అక్కడ మెంబరుగా ఉండాలని రెండవ సమితిలో ఓటులేకుండా హాజరు కావచ్చునని ఉంది. అట్లా కాకుండా రెండు సమితులలోను సభ్యత్వం ఉంటే బాగుంటుంది. దానిని గురించికూడా మంత్రిగారు ఆలోచించాలని కోరుతూ శలవుతీసుకుంటున్నాము.

(శ్రీ పి. వి. శివయ్య (పీమకొండ) : అధ్యక్ష, మూడు సంవత్సరాలనుంచి పంచాయతీ రాజ్యపరిపాలనా నిర్వహణను చూచినమీదట సమితుల పరిషత్తుల నిర్మాణానికి సంబంధించిన చట్టం అనుభవాలదృష్ట్యా మార్పుచేయవలసి ఉంటుందని యీ సవరణబిల్లును తీసుకువచ్చారు. మార్పుచేయవలసిన అవసరం ఉందని గమనించడంవరకు సంతోషమే. కాని బిల్లు పైనలుగా మన ఎదుటికి వచ్చిన దానినిబట్టి చూస్తే అవసరమైన మేరకు యీ మార్పులను చేయవలసి ఉంటుందని ప్రభుత్వం గమనించినట్లుగా లేదు. ఇది సభలో అన్నివైపులనుంచికూడా సభ వెలుపల ప్రజలలో కూడా చాలా కాలంగా ఉన్నకోరిక. పంచాయతీ బోర్డులు సమితులకు basic గా ఉండే units పంచాయట్‌బోర్డు ఎన్నికలు direct గా జరిగితే బాగా ఉంటుందనీ, secret ballot ద్వారా జరిగితే బాగా వుంటుదని ప్రసిడెంటులను డైరెక్టుగా ఎన్నుకోవాలని యిదివరకు ఆందోళన ఉంటూవచ్చింది. ఇదే సందర్భంలో ప్రజలందరియొక్క adult franchise తో సమితులకు direct గా ఎన్నికలు జరిగితే ఎక్కువ విస్తృతమైన ప్రాతిపదిక మీద ప్రజాభిప్రాయం మీద సమితులు పరిషత్తులు ఏర్పడడానికి వీలుంటుందని అందరూ గుర్తించినదే. అది ఆవిధంగా చేయడం సాధ్యమైనపనికాదు. సమితి ప్రసిడెంట్లనుగాని, పరిషత్తుల అధ్యక్షులనుగాని ఉపాధ్యక్షులను గాని నేరుగా ప్రజలద్వారా ఎన్నుకోవడం సాధ్యంకాదన్నపుడు కనీసం franchise ను విస్తృతం చేయాలి. Electoral college వోటర్లు అందరితో కూడి వది కాకపోయినప్పటికి సమితిఏరియాలో ఉండే పంచాయతీబోర్డుల్లోవి సభ్యులతో కొంచెం విస్తృతమైన ప్రాతిపదికమీద ఎన్నికలు జరిపించడం కష్టమైనపని కూడాకాదు. పంచాయతీ బోర్డుఎన్నికలు జరుగుతాయి. పంచాయతీబోర్డు వోటర్లు ఆసమయంలోనే సమితిప్రసిడెంటుని ఎన్నుకోవడం simultaneous గా జరుగవచ్చు. దానికోసం ప్రత్యేకంగా డబ్బు ఖర్చుచేయవలసిన అవసరం ఉండదు. ప్రజలందరుకూడా ప్రెసిడెంటును నేరుగా ఎన్నుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి దీనిలో impracticability గా పెద్ద expenditure అవసరమవుతుందనే సమస్యలేకుండానే యీపని చేయడానికి వీలుంది. అటువంటప్పుడు దానిని మంత్రిగారు అంగీకరించకపోవడానికి పెద్దయిబ్బందిఉందని ఎందుకనుకుంటున్నారో తెలియడంలేదు, న్యాయంగా విస్తృతమైన ప్రాతిపదిక మీదనే adult franchise ను ఆధారంగానే డైరెక్టుగా ప్రసిడెంటు ఎన్నికలు జరగాలని కోరడంలో కారణాలు ఏమిటో మంత్రిగారు ఉదహరించారు. అయితే అది ఒక good sense కు appeal చేసి ప్రజలలో నైతికవిలువలను పెంపొందించడం ద్వారానే ఎన్నికలలో అనుసరించబడే corrupt practices ను అదుపుచేయడంగాని ఊరికే ఎక్కువ మంది వోటర్లు అయినందువల్ల ఉపయోగం ఏమిటని అంటున్నారు. ఊరికే కేవలం sentiment కు అప్పీలు చేసి ప్రజలలో నైతిక విలువలను పెంపొందించడానికి ఎన్ని ఉపన్యాసములు

చేసినప్పటికీ వోట్లకోసం తిరిగేవాడు జేబులో డబ్బుపేసుకుని అనేక రకాల అధికారాలు ఉపయోగించి ఒకరకాల వాగ్దానాలు చేయడం ఉద్యోగాలపేరుగాని డబ్బుపేరుగాని మరొక రకంగా గాని ఇచ్చేలంచాలు తప్పవు. వీటి అన్నిటినిచూస్తే ప్రెసిడెంటు ఎన్నికలు విస్తృతంగా ఎడిపితే కొంతపరిమితి లోనైనా వీటికి హద్దులను ఏర్పరచడానికి వీలుంటుంది. సమితులు, పరిషత్తులు constitute చేసేటప్పుడు ప్రత్యేకమైన interests కల్గిన కొందరిని co-opt చేసుకోవచ్చునని అనుకొన్నాము. ఇప్పుడు కొత్తగా co-operation, rural development కు సంబంధించి స్పెషలుగా కొంతమందిని co-opt చేసుకొనవచ్చునని అన్నారు. అన్ని పరిషత్తులలోను, సమితులలోను అధికారములో ఉన్న పార్టీ ఇంకొక 4 వోట్లు అదనముగా సంపాదించుకొనేదానికి ఈ co-option పద్ధతి ఉపయోగపడుతున్నది. ప్రెసిడెంటు ఎలెక్షనుకు సంబంధించి పార్టీ మెజారిటీ లేక పోతే మెజారిటీ వచ్చేవరకు ఎన్నికలను వాయిదా వేస్తున్నారు ఏదో రకముగా తిప్పలుపడి మెజారిటీ తెచ్చుకొని ఎన్నికలు జరుపుతున్నారు ఆ వచ్చిన ఒకటి, అర మెజారిటీని స్థిరము చేసుకోవడానికి co-option ను దానికి తోడుచేసుకొంటున్నారు. లేకపోతే వారి గ్రూపుయొక్క బలాన్ని పుంజుకొనే దానికి ఇంకొక నలుగురిని తీసుకొనివచ్చి ఉద్యోగాలలో పెట్టి, వారికి అధికారాలుఇచ్చి ఆ మురాను పెంచుకొనేదానికి ఈ co-option ను ఉపయోగించుకొంటున్నారు. నేను ఎరిగి వున్నంతవరకు యీ co-option వారి ప్రత్యేక గుణగణాలను బట్టి, వారికి ఉన్న నైపుణ్యాన్ని బట్టి జరగడము లేదు చట్టములో co-option కు experience in co-operation and rural development అని పెట్టారు. Co-operation లో experience అనే దాన్ని definite గా define చేసి ఫలానా వ్యక్తులను co-opt చేసుకోవాలనేది ఏమీలేదు. అలాగే rural development అనే మాట వుంది. దీనికి హద్దు ఏమిటి ? ఎవరిని అయినా co-opt చేసుకొనేదానికి అవకాశము వుంటుంది. ఇలా కాకుండా కొన్ని రకాల నైపుణ్యము లక్షణాలు వున్న వ్యక్తులను co opt చేసుకోవాలనే నిబంధన పెట్టడము న్యాయము. ఇది democratic principle ప్రకారం జరగాలంటే యీ House లో మాదించినట్లు proportional representation పద్ధతి మంచిదని నా అభిప్రాయం. సమితులలో ఎన్ని గ్రూపులు అయితే వున్నవో వారి వారి పలుకుబడి బలాన్ని బట్టి మెంబర్సు return అవడానికి అవకాశం వుంటుంది. సమితిలో మెంబర్సుకాని ఇద్దరు మెంబర్సును ప్రతి Standing Committee కి సమితి కనుక decide చేసివేయగలిగితే co-opt చేసుకోవచ్చు అని ఇదివరకటి చట్టములో వుంది. అధికారములో వున్న పార్టీ opposition party కొద్దిగా వున్నా, బలముగా వున్నా సమితి కార్యకలాపాలలో వారికి ఏవిధమైన ప్రాతినిధ్యము లేకుండా eliminate చేసేదానికి outsiders ఇద్దరిని

co opt చేసే principle ను ఉపయోగించారని మన అనుభవములో కనిపిస్తున్నది. మా సమితిలో 42 మంది మెంబర్సుకు 20 మంది opposition లో వున్నాము. ఈ 20 మంది తరపున ఒక్కరికి representation లేదు. ఈ విధముగా opposition ను eliminate చేసేదానికి ఉపయోగపడుతున్నది. దానికి తోడు ఈ co-option తీసుకొని వచ్చి పెట్టారు. Standing Committees కి సంబంధించి proportional representation ప్రకారం జరిగినట్లయితే కొంత బాధ తగ్గుతుంది. Standing Committees democratic గా ఏర్పడుతాయని మనవిచేస్తున్నాను. General body కన్న Standing Committee కి ఎక్కువ అధికారాలున్నవి. Standing Committees చేసిన ఏ నిర్ణయాలనుకూడ General body question చేయడానికి ఏవిధమైన అధికారము సమితులలోగాని, జిల్లాపరిషత్తులలోగాని లేదు. గుంటూరుజిల్లా పరిషత్తులో ఇలాంటిదే వస్తే General body కి అధికారము లేదని అన్నారు. కాబట్టి Standing Committee ఏమైనా తప్పు కార్యక్రమము నిర్ణయము చేసినప్పుడు, డబ్బు దుర్వినియోగము అయిపోయేది చేసినపుడు దానిని control చేసే అధికారము General Body కి వుండాలి. ఏ పార్టీ మెజారిటీలోవున్నా misbehave చేయడానికి వీలులేకుండా General body కి judge చేసే అధికారము వుండాలని మనవి చేస్తున్నాను. ఈ చట్టములో legislators కు ఓటింగురైటు ఇస్తూ ఒక సవరణవున్నది. మంచిదేకాని సభ్యుని నియోజకవర్గములో ఎన్ని సమితులుంటాయో అన్నింటిలోను ఓటింగురైటు ఇచ్చినా ఇబ్బందిలేదు. కాబట్టి అన్ని సమితులలోను ఇవ్వాలి. ఈ ఓటింగురైటు 1964 ఉపరాత అమలులోకి వస్తుందని వున్నది. అలాకాక ఈ చట్టము pass అయిన వెంటనే legislators కు ఓటింగురైటు ఇస్తే పేమీ ప్రమాదములేదు. ఇప్పుడున్న set up తలక్రిందులు అవదు. కాబట్టి ఆలకముగా ఏర్పాటుచేయమని కోరుతున్నాము. సమితి ప్రెసిడెంటు తాను అవసరమని అనుకొంటే ఎక్స్‌పర్ట్స్‌ను, ప్రత్యేకమైన విషయం మీద సలహా తీసుకోదగినవారు వుంటే అటువంటివారిని స్టాండింగ్ కమిటీకి ఇన్వైటు చేయవచ్చునని వుంది. అది ఒపీనియన్ వెయిటేజ్ కోసం అయితే ఒకవిధంగా మంచిదే, తెలిసినవారిని, అనుభవంగల పెద్దమనుష్యుల సలహా తీసుకోవడం తప్పుకాదు. అయినా ఈ అవకాశం తీసుకొని ఎక్స్‌పర్ట్స్ అయినా కాకపోయినా కొంతమందిని తీసుకువచ్చి వాకి కొంత ఇంపార్టెన్స్ ఇచ్చి ఒక డిఫెన్స్‌రింగ్ ఎక్‌ట్రెండ్ చేసుకొవటానికి, మంచి తత్వాలకు ఉపయోగించుకొవడానికి ప్రెసిడెంటుకు వీలుంటుంది. అందువల్ల ఈ ప్రొవిజన్ ఇలా వుండటం మంచిదికాదని నేను అనుకొంటున్నాను. ఒకవేళ అది వుండాలనే గవర్న్‌మెంటు పట్టుబడితే ఎక్స్‌పర్టును ఇన్వైట్ చేసేటప్పుడు ఎక్స్‌పర్ట్స్ అంటే ఏమిటో డిఫైన్ చేసి ఫలానా ఫలానా క్వాలిఫికేషన్స్ వుండాలనే విధంగా నిర్దేశిస్తే మంచిదని మేము సూచిస్తున్నాము. పరిషత్తులు సమితులు ఏర్పాటు అయ్యేటప్పుడు, ఎన్నికలు అయిపోయినతరువాత

రాష్ట్రం మొత్తంమీద వున్న ఉపాధ్యాయులు గాబరాపడ్డారు. వారిలో కొంతమంది ఫలానా ముఖా రావాలి, ఫలానాముఖా రాకూడదు, ఫలానా వ్యక్తి ప్రెసిడెంటుగా రావాలి, ఫలానా వ్యక్తి రాకూడదు అని శక్తి వున్నిచోట ఇంటరెస్ట్ చూపారేమోకాని అసలు భయపడటానికి కాని, ఇంటరెస్టు చూపడానికికాని ఒక కారణంవుంది. ఈ ఉపాధ్యాయులకు సంబంధించి సమితులలో, జిల్లా పరిషత్తులలో కొన్ని రూల్స్ వున్నావాటిని అమలు జరపటంలేదు. ఎలిమెంటరీస్కూల్సు టీచరు వున్నాడంటే అధికారవర్గంనుండి ఎలాంటిచర్య వచ్చినా ఇతనికి ఎలాంటి ప్రొటెక్షన్‌లేదు. నిత్యం ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని బ్రతకవలసి వస్తున్నది. విజిట్ చేయకుండా, ఫలానా తప్పు వుండవి చెప్పకుండా ప్రెసిడెంట్ తనకు ఇష్టమయితే ఒక బ్లాకునుండి మరొబ్లాకుకు, 50, 60 మైళ్ళ దూరంగాకూడా టీచర్స్‌ను మారుస్తున్నారు, పనిష్‌మెంట్ ఇచ్చి మారుస్తున్నారా అంటే కాదు. వారిమీద ఎలిగేషన్స్ వుండవు, ఒకవేళ వున్నప్పటికీ ఎంక్వయిరీలేదు, ప్రూఫ్‌లేదు. టీచర్స్‌ను అసలు ఎడ్యుకేషన్‌ను సమితి, పరిషత్తు పర్‌వ్యూనుండి తీసేస్తే సమితులలోకాని, పరిషత్తులలోకాని అధికారం కావాలని కోరేవారు, డి.డి.ఓ.లు ఎవరూ వుండరు. ఎన్నికలయిన తరువాత కరప్షన్ పెరగడానికి కారణం సగం ఎడ్యుకేషన్ సెక్షన్‌ను సమితులకు అప్పగించటం అని నేను అనుకొంటున్నాను. ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు ఎలాగూవుంది, డి. ఇ. ఒ. వున్నారు, డిప్యూటి ఇన్‌స్పెక్టర్సు వున్నారు, డైరెక్టర్స్ వున్నారు. పైనుండి క్రిందవరకు చాలా మంది ఆఫీసర్లు వున్నారు. వారే అన్నిచోట్లా మేనేజ్‌చేస్తే బాగుంటుంది. సమితి క్రింద వున్నవాటిని కూడా వీరి కష్టడిక్రింద పెడితే బాగా వుంటుంది. వారిక్రింద వుంచడంవల్ల ముఖాతత్వాలలో వారిని ట్రాన్స్‌ఫర్ చేయించటం, జీతాలు ఇవ్వకపోవటం, స్కూల్స్‌కు అద్దె ఇవ్వకపోవడం వంటి ఎన్నో అన్యాయాలు జరుగుతున్నాయి. కనుక సమితులకు ఎడ్యుకేషన్ సెక్షన్ లేకుండా నేరుగా గవర్న్ మెంటు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు క్రింద వుంచే బాగుంటుందని మనవి చేస్తూ సెలవు తీసికొంటున్నాను.

డాక్టర్ యం. చెన్నారెడ్డి : అధ్యక్ష, నిన్న ఈ నివేదికను సమర్పిస్తూ చాలా విషయాలు వ్యక్తపరచటానికి నేను ప్రయత్నంచేసిన తరువాత కూడా అనేకమంది గౌరవ సభ్యులు ఈ చర్చలలో పాల్గొని తమ అభిప్రాయాలను తెలిపారు. కొందరు సభ్యులు సమితులలో, పరిషత్తులలో వుండే కష్టసుఖాలను చెప్పటానికి తమ అవకాశాన్ని ఉపయోగించుకొన్నారు. ఈ విషయాలను గురించి చెప్పటం మంచిది కాదని నిన్న స్పీకరుగారు చెప్పినప్పటికీ చాలామంది సభ్యులు ఆ విషయాలు తెల్పినందుకు వారికి సంబంధించినంత వరకూ నేను వారికి కృతజ్ఞత తెలియచేస్తున్నాను. వారిచ్చిన సూచనలు దృష్టిలో పెట్టుకొని ఏ మేరకు సాధ్యమో అమలు పెట్టటానికి, ఆచరణలో పెట్టటానికి వీలుంటుందో అప్పుడు చేయటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని మనవి చేస్తున్నాను. డైరెక్టివ్‌ప్రిన్సిపల్స్ గురించి మాట్లా

దని సభ్యులు ఎవరూ లేరు. కావాలని కొందరు, అక్కరలేదని కొందరు, మొత్తంమీద అందరు సభ్యులు ఆ విషయంగురించి మాట్లాడారు. ప్రతివారు చెప్పిన విషయాలపై సమాధానం చెప్పాలంటే సుదీర్ఘమైన ఉపన్యాసం అవుతుంది. చాలా టైమ్ పడుతుంది కనుక వాటన్నిటికీ వివరంగా సమాధానం చెప్పదలచుకోలేదు. అంతమాత్రాన వారు చెప్పిన విషయాలలో బలం లేదని నా అభిప్రాయంకాదు. న్యాయమైన విషయాన్ని, విజమైన విషయాన్ని, చెప్పటానికి నేను ఎప్పుడూ జంకను. పంచాయతిరాజ్య మంత్రిగా వున్నప్పటికీ పిరికితనం నాకు ఆడ్డురాదు. అన్యాయాలు జరుగుతున్నచోట, లంచం తీసుకొంటున్న చోట తప్పకుండా చర్యతీసుకొంటాము. కాని నిస్సహాయంగా వుండామా లేక వీటినన్నింటిని ఆరికట్టి ప్రజాస్వామికంగా నడపటానికి ఇంకో మార్గం ఏదైనా ఆన్వేషిద్దామా అనే విషయాలపై జరిగిన చర్చలు, వాదాలు నాకు సంతృప్తికలిగించలేదు. గవర్నమెంట్ పిన్‌స్టేజ్ అనో, మినిష్టర్ పిన్‌స్టేజ్‌అనో, లేక డిపార్టుమెంటు పిన్‌స్టేజ్‌అనో చేయరానివనులు చేయము. వీలై నంతవరకూ అందరి ఆదరాభిమానాలు చూరగొనడానికీ, వారి కష్ట సుఖాలను దృష్టిలో వుంచుకొని చేయగల్గినంత మేలు చేయగలమనే గాఢమైన విశ్వాసం నాకు వుంది. ఈదేశంలో ప్రజాస్వామికం నిలవాలంటే విజమైన వాతావరణం నిర్మాణం కావాలంటే పంచాయతీసమితులు, జిల్లాపరిషత్తులు బలపడి ఆదర్శవంతంగా పని చేయ గల్గాలి. ఆలాచేస్తూ ప్రజాసామాన్యంలో ఉత్సాహం, ప్రోత్సాహం కల్గించినవాడే ఈ దేశంలో ప్రజాస్వామ్యం నిలుస్తుంది, ఈ దేశంలో ప్రజాస్వామ్యం నిలుస్తే ప్రపంచంలో ప్రజాస్వామ్యం నిలుస్తుంది అనే విశ్వాసం కలవాడిలో నేను ఒకడ్ని కాబట్టి దానిలో మా పిన్‌స్టేజ్ ఆడ్డురాదు. కాని డైరెక్టు ఎలక్షన్ జరిగితే బ్రహ్మాండంగా జరుగుతుందనే వాదన నాకు సంతృప్తికల్గించలేదని విచారపూర్వకంగా మనవి చేస్తున్నాను. ఒక బ్రహ్మాండమైన మహారాష్ట్ర చట్టాన్ని గురించి (ఇంకొక రాష్ట్రములో ఉండేటటువంటి దానిని) ఈ అసెంబ్లీ వేదికపై మాట్లాడడం భావ్యం కాదు, ధర్మం కాదు, వా ధర్మాన్ని అతిక్రమించినవాడిని అవుతాను. కాబట్టి నేను దానిపైన వివరంగా విమర్శన చేయదలచుకోలేదు. నేను అపార్థం చేసుకోబడుతానేమో అనే భయముతోకూడా, దాన్ని గురించి నేను వివరంగా చర్చ చేయదలచుకోలేదు. కాని నేను దానిని చదువుకొని స్వయంగా అక్కడికి వెళ్ళి చూచి పరిశీలన చేసిన తరువాత కూడా వాకు తెలిపింది ఇది. అక్కడ direct election ఎక్కడ చేశారు అంటే, జిల్లా పరిషత్తులోకి Council Members ను ఎన్నుకొన్నారు. ఆవిధంగా ఎన్నుకోబడినవటువంటి వారు "not less than forty and not more than sixty ఉంటారు. ప్రతిజిల్లాకు కనీసం రెండు electoral colleges ఏర్పాటు చేసి, ఆ విధంగా ఎన్నికలు జరిపి పంచాయితీ సమితులోకి ఆవిధంగా వచ్చినటువంటి వారు 5, 6 మంది సభ్యులు అందులో వుంటారు. అటువంటి

పంచాయితీ అధ్యక్షులకు, కొన్ని electoral colleges ఏర్పాటు చేసి, పంచాయితీ సభ్యులందరు కలిసి, ఆ electoral colleges నుంచి 6, 7, 8, 9 మందిని ఎన్ను కొంటారు. అవిధంగా electoral colleges నుంచి వచ్చిన పంచాయితీ అధ్యక్షులు అందులో వుంటారు.

(Mr. Speaker in the Chair)

చివరకు 15, 20 మంది ఉంటారు. ఆ 15, 20 మంది అందరు కలసి మళ్ళీ ఒక పంచాయితీ సమితి అధ్యక్షుని ఎన్నుకొంటారు. ఈ direct elections అనే దాంట్లోనూడా ఆ indirect election తప్పలేదు అధ్యక్షుల్ని ఎన్నుకోటానికి మళ్ళీ జనులలోకిపోయి లంచాలయిచ్చి జీపులలో మోసుకొని పోయి వోటర్లను కొను క్కొనే అవకాశాలు ఉన్నాయని స్పష్టంగా కన్పడుతుంది. మన ఆంధ్ర రాష్ట్రము లో అది అట్లాచేయడానికి సాధ్యంకాదు. అట్లా జరగదు. మన రాష్ట్రంలో మైసూరులో ఏ విధంగా అది సాధ్యం అయిందంటే, మైసూరుయొక్క పరిస్థితిని విమర్శించే ఉద్దేశం నాకులేదు. కాని వారికి అక్కడ ఉండేటటువంటి అధికారాలు ఏమీలేవు. వెయ్యి రూపాయలుపూడా మంజూరు చేసేటటువంటి స్థోమత పంచాయితీ సమితులకు అక్కడలేదు. ఆ విధంగా ఉంచడంవల్ల అక్కడ direct గా పంచాయితీసమితి అధ్యక్షుడు ఎన్నుకోబడి మిగతావారు ఆ విధంగా ఉండడం జరుగుతున్నది. కాని ఇక్కడ అట్లాకాదు. పంచాయితీ సమితి అధ్యక్షుని నేరుగా ఎన్నుకొనిన తరువాత అతడు అమెరికా ప్రెసిడెంటు వచ్చినట్లుగా వచ్చి పంచాయితీ ఆధ్యక్షులనందరినీ కలుపుకొని నిర్వహించాలంటే అది ఎంత కష్టమో ఆచరణలోగాని అర్థం చేసుకోలేరు. ఈ నాడు జిల్లాపరిషత్తులో Selection Committees ఉన్నాయి. వాటిలో select అయిన candidates ను తీసుకొండయ్యా అని చెప్ప పంచాయితీసమితి అధ్యక్షుడు జిల్లా పరిషత్తులో ఒక సభ్యుడుగా ఉండి, బాధ్యతలు కలిగి ఉండికూడా ఈ నాడు విధోరణిలో కొన్ని కొన్ని ఇబ్బందులు, కష్టాలు కలుగు తున్నాయో మీకు చెప్పి నేను అధికంగా ఈ House time తీసుకో దలచుకోలేదు. పంచాయితీ సమితిలో ఉన్నపుడు పంచాయితీ అధ్యక్షులతో సంబంధం లేకుండా ఉంటే యిప్పుడు జరుగుతూ ఉండేటటువంటి అనుభవమునుబట్టి, అది ఎంత చిక్కుతో కూడుకొని ఉన్నదో, ఆచరణలో ఎన్ని ఇబ్బందులు కలుగుతున్నాయి అనేది కన్పడుతూ ఉన్నది. కాబట్టి ఇది మంచిది అని వేము ఎప్పుడూ అనను. దీంట్లో ఇబ్బందులు ఉన్నాయనికూడా ఒప్పుకోటానికి వేము సిద్ధంగా ఉన్నాము. కాని, దీనికి బదులు మరొక పద్ధతి రావాలి అన్నప్పుడు, ఇంకా కొంతకాలము మనము అనుభవాలమ చూచి, ఇంకా కొంత జాగ్రత్తగ దీనిని పరిశీలించికే తరువాత ఏదైన మార్పుచేసుకొంటే బాగుంటుందేమో అని వేము అనుకొంటున్నాము. రాఘవులుగారు ఒకమాట చెప్పారు. ఏమైన మన Act లో

కొందరపాటుగా amendment చేసుకొనడంవల్ల ప్రయోజనం ఉండదు. ప్రపంచములో matured countries లో జరుగుతున్న దానిని జాగ్రత్తగా పరిశీలనచేసి, అనుభవములో కొన్ని సాధకబాధకాలు ఉంటే, వాటిని సహించుకొని కొంతకాలము అయిన తరువాత సవరణచేయడం మంచిది అని చెప్పారు. అది చాల ఉత్కృష్టమైన విషయం. కాని, ఈ మంత్రివర్గము అధికారములోకి వచ్చిన తరువాత ఇప్పుడు ఉండేటటువంటి ఈ పంచాయితీ బిల్లుగాని, పంచాయితీ సమితి జిల్లాపరిషత్తు బిల్లుగాని ఈ రెండు ఒక విచిత్రమైన పరిస్థితులతో ఉంటున్నాయి. ఒకటి—పంచాయితీ బిల్లు ఆంధ్రలోను, తెలంగాణాలోను వేరు వేరుగా ఉంటె, రెండింటిని ఒకటిగా చేసేటటువంటి integreted Bill ఒకటి కావాలని వెనుకటి అసెంబ్లీలోనే ప్రత్యేకంగా ఒక బిల్లు రావడము దానిని Select Committee కి పంపించడము, ఆ Select Committee సంపూర్ణంగా అంగీకరించినటువంటి ఒక report రావడము, కాని legal గా, technical గా, అసెంబ్లీ dissolve అయింది కాబట్టి కొత్తగా ఒకటి తేవడము ఆ పరిస్థితులలో ఈపంచాయితీ సవరణ బిల్లు ఈ House ముందు తేవడం జరిగింది. అట్లాగే M.L.As, M.L.Cs వారు పీటిలో ఉండ కూడదని చర్చలుజరిపి, వారు పీటిలో ఉండకూడనేటటువంటి ఒక వాయుమండలాన్ని నిర్మాణంచేసి, దానిని ఆచరణలోపెట్టేటటువంటి వందర్భంలో తిరిగి కొత్త ఎన్నికలుజరగడము, కొత్త అసెంబ్లీ రావడము జరిగింది. ఈ రెండు మామూలు సవాలుగా మమ్ములను stare చేస్తూ ఉండేటటువంటి సమస్యలు. వీటిని తప్పించుకోలేకుండా ఈనాడు మనము ఈ సవరణలలోకి పోయామేగాని మరొకటి కాదు. ఏమైనప్పటికి ఇంకా కొంత అనుభవము గడించి, ఇంకా కొన్ని కష్టాలు వచ్చినా సరే, వాటిని సర్దుకొనిపోతేనె, దీనికి ఒక స్థైర్యము, ఒక stability, ఒక మంచి అనుభవము కలుగుతుందని, రాఘవులుగారు చెప్పినట్లుగానే నేను అనుకొంటున్నాను. కాబట్టి, తప్పనిసరి అయినందువల్లనే ఈ సవరణలు చేవడం జరిగిందని మనవి చేస్తున్నాను. అయితే ఆచరణ యోగ్యంగా ఉండేటటువంటి, నిజంగా ఇట్లా చేస్తె లాభము వస్తుంది అనేటటువంటి సూచనలను అంగీకరించడానికి ప్రభుత్వము ఎప్పుడూ వెనుకకు పోలేదని నేను మళ్ళీ మనవి చేస్తున్నాను. కె. వి. నారాయణరెడ్డి గారు మాట్లాడుతూ 25, 26 amendments మేము ఏకగ్రీవంగా చేశామని కొన్నిటితో మాత్రం భేదాభిప్రాయాలు ఉన్నాయని అన్నారు. కాని ఈ 25, 26 సవరణలు ఏకగ్రీవంగా ఎవరు చేశారు? అందరము కలిసి చేశాము. ప్రభుత్వము కూడా అంగీకరించింది, ఈ పార్టీ కూడా అంగీకరించింది అనేటటువంటి సంగతి ఎవరుకూడా మరచిపోకూడదు. అటువంటప్పుడు, ఇన్ని మార్పులు చేయడానికి ప్రభుత్వము పూనుకొంటున్నప్పుడు ఒక direct elections కు మాత్రం ఒప్పుకోవడంలేదు. ఎందుకంటే ఈ alternative పద్ధతిలో చిక్కులు లేవు, అనేటటువంటి విశ్వాసం లేదు. ఈ వందర్భంలో మంత్రిగారికి విశ్వాసము

లేకుండా పోయిందని చెపుతున్నారు. Regional Committee లో ఒక పెద్దమనిషి ఆ విధంగా అన్నాడు, నేను అదేమాట అంటున్నాను, ప్రజాస్వామికములో విశ్వాసం లేకుండా పోయిందేమో అనేటటువంటి ఒక వ్యాఖ్యానం చేయడానికి అవకాశం కల్పిస్తున్నాను అనే సంగతి వాళ్ళు తెలుసును. అయినా, నిజంగా చెప్పాలంటే, general elections లో కొన్ని constituencies లో ఏ విధంగా జరిగిందోగాని, అనేకచోట్ల general elections ఎంతో భయంకరంగా జరిగినాయి. వాటిపేర్లు చెప్పదలచుకోలేదు కాని 50, 60 70 వేల ఓట్లు ఉండేటటువంటి కొన్నిచోట్ల 200 మైళ్ళ, 300 మైళ్ళలో ఓటర్లు ఉంటేకూడ car పంపించి ఓటర్లను తెప్పించినటువంటి పరిస్థితులు నాకు తెలుసును. ఈ విధంగా general elections జరుగుతూ ఉండేటప్పుడు అందులో ఏదో బ్రహ్మాండంగా గొప్ప తనం ఉన్నది అనుకొనడంలో ప్రయోజనంలేదు. నిజానికి ప్రజలలో ఒక నైతికమైన వాతావరణాన్ని తయారు చేయటానికి ప్రయత్నంచేసి, అది విజయవంతంగా ఉంటే మనము ఏది చేసుకొన్నా సాగిపోతుందిగాని రేకపోతేలేదు. ఒక గౌరవనీయ సభ్యుడు ఆ ప్రక్కనుంచి అన్నాడు, నిజంగా ప్రజలమ మనం అంత చులకనగా చూడకూడదు, అందరు లంచాలకు అమ్ముడు పోతారాయని. నిజంగా general elections లో ప్రజలు కాదు గాని ప్రజలచుట్టు ఉండేటటువంటి కొంతమంది మురాదార్లు తయారై గ్రామాలను వంచుకొని వ్యవహారాలు చేస్తు ఉండేటటువంటి పరిస్థితులు ఈ నాడు గ్రామాలలో ఉన్నటువంటిది యదార్థం కాదంటారా అవి నేను గౌరవసభ్యులను అడుగుతున్నాను. అంతేకాకుండా, ప్రజలు అట్లా అమ్ముడుపోతే opposition లో ఇంతమంది రాగలుగు వారా, ఇంతమంది ప్రతిపక్షంలో వచ్చారుకదా అవి చెప్పితే, oppositions వాళ్ళంతా అమ్ముడుపోకుండా, ఇక్కడవాళ్లంతా కొనుక్కొనేవచ్చారా అని నేను సవాలుచేస్తున్నాను. అది చాలా పొరపాటైన విషయము. అది యదార్థముగా చెప్పేటటువంటిమాటకాదు. నిజానికి చెప్పాలంటే ఎవరికివారు ఏవిధంగా చేసుకొన్నారో తమ అనుభవములోనే తెలిసి ఉంటుంది. కాన ఈనాడు elections petions రావడం, కేసులు జరగడం చూస్తూనే ఉన్నాము. అందుచేత, మనము ఒక పద్ధతిని నిర్మాణం చేసే కొరకు ఆలోచన చేసేటటువంటి విధమము అది కాదేమోనని నేను మనవి చేస్తున్నాను. నేను ఈ విషయం గురించి ఎంతో ఆలోచన చేశాను. ఇది నిజంగా ఆచరణయోగ్యంగా ఉండగలుగుతుందా అని బాగా పరిశీలించి చూచుకొన్నాను, కాని నావరకునాకు అది సంతృప్తికలిగించలేదు. కాబట్టి దానిని నేను అంగీకరించడానికి వీలులేకుండా ఉన్నదని నేను విచారపూర్వకంగా మనవి చేస్తున్నాను. Regional Committee లో ఒకవర్గ వచ్చినప్పుడు ఒకగౌరవ సభ్యులు చెప్పారు, పంచాయతీసమితిలో Standing Committees సమావేశము జరుగుచున్నప్పుడు పంచాయతీ సమితి అధ్యక్షుడు ఉండకపోతే ఆయన అధికారం

ఇంకొకరికి అప్పచెప్పిపోతే Vice President కు అధికారాలు ఇచ్చిన ఆయన Standing Committees లో అధ్యక్షుడుపని నటించడాని పీలులేదు. ఒకవేళ Vice-President Standing Committee లో member గా ఉంటే ప్రసిడెంటుగానప్పుడు గాని లేనప్పుడుగాని Vice President అధ్యక్షత వహించడానికి పీలున్నదిగాని, ఆతను ఆ Standing Committee లో member కాకపోతే మాత్రము అతను అధ్యక్షుడుగా ఉండేటటువంటి అవకాశం ఆయనకు లేదు అట్లా ఉండకూడదు. అది సరియైనపద్ధతి కాదు. కాబట్టి దానిని మారిస్తే బాగుంటుందనే సూచన వారు చెప్పారు. అది నేను బాగా పరీక్షచేసి ఆలోచనచేసిన తరువాత నిజంగా, అధ్యక్షులవారి అనుమతితో ఈ నిమిషములో నైనా అటువంటి సవరణ తేవడానికి సిద్ధంగా ఉన్నాను. ఈ Act లో Rule 77 లో ఈ విధంగా provide చేయడానికి సిద్ధంగా ఉన్నాను. If the Vice President exercising the powers of the President is to preside over the meetings, of the Standing Committees, the Act in that part shall be amended accordingly. ఆ విధంగా అంగీకరించడానికి మాకు ఏమీ అభ్యంతరంలేదని నేను మనవి చేస్తున్నాను. ఇంకా చాలా విషయాలు గౌరవనీయ సభ్యులు చెప్పారు, వాటిని గురించి, ఎక్కువకాలము తీసుకోకుండా చాలాక్లుప్తముగా నా అభిప్రాయాలను చెప్పేందుకు ప్రయత్నం చేస్తున్నాను. జిల్లా పరిషత్తులలో, పంచాయితీ సమితులలో పని చేస్తున్న teachers కు చాలా అన్యాయం చేస్తున్నారని, కష్టపడుతున్నారని గంద్రగోళము జరుగుతున్నదని కాబట్టి ఈ teachers పై control జిల్లాపరిషత్తుల నుంచి పంచాయితీ సమితులనుంచి తీసిపోయేయాలని చెప్పారు. ప్రోగ్రెసివ్‌గా ఉంటున్నాము అనుకునేవారు, డైరెక్టు ఎన్నికలు కావాలని అనుకునేవారు, ప్రజలకు సంపూర్ణంగా అధికారాలు ఇవ్వాలని చెప్పేవారు, ఈనాడు పంచాయితీ సమితులకు జిల్లా పరిషత్తులకు, ఎడ్యుకేషన్‌ను చప్పగించకూడదని, వెనకటి డిస్ట్రిక్టు బోర్డ్సు వాతావరణం కూడ మటుమాయమై అంతకంటె అతిక్రమించి వెనక్కు పోయేవాదన చెబుతుంటే నాకు ఆశ్చర్యం కాకుండా పోలేదు. ఇది ఆశ్చర్యకరంగా ఉన్నది. విద్యకు సంబంధించిన వ్యవహారాలలో అన్యాయాలు జరుగుతున్నవని, వాటికి ఏమి చేద్దామని చెబితే ప్రభుత్వం వినటానికి సిద్ధముగా ఉన్నది, ఆచరణలో ఏదైనా చేయటానికి సిద్ధముగా ఉన్నది. కాని విద్య ఎద్దు, హరిజను సంక్షేమం వద్దు, ఇరిగేషన్‌కూడా వద్దని ఒక పెద్దమనిషి చెప్పాడు- యీ విధంగా ఏమీ వద్దు అని అంటే ఇక జిల్లా పరిషత్తులు ఎందుకు అని నేను అడుగుతున్నాను. డైరెక్టు ఎన్నికలు జరిపించటానికే పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు, అంటే, అసలు యీ సంస్థలే వద్దని ప్రభుత్వం ఎందుకు అనుకోకూడదని నేను అడుగుతున్నాను.

టీచర్సు వ్యవహారం చాల కష్టమైన మాట అని నేను వప్పుకుంటాను. గ్రామాలలో మనకు స్కూల్సు కావాలి; టీచర్సు మంచివారు దొరకకుండ ఉన్నారు. టీచర్సు వేకెన్సీస్ వస్తుంటాయి. సమర్థులైన టీచర్సు వచ్చి గ్రామాలకు వెళ్ళి డ్యూటీలో జాయిన్ కావాలంటే, ఎవరూ చిన్నచిన్న గ్రామలకు వెళ్ళకుండ ఉన్న పరిస్థితులను మనం ఈవాడు ఎమర్జెన్సీలున్నాము. అనేక యిబ్బందులున్నవి. రాజకీయ కారణాలకు, గ్రూపులకు, పార్టీలకు - ఉపయోగంగా లేరనే కారణంగా టీచర్సును ట్రాన్సఫర్స్ చేస్తున్నారనేమాట చెబుతున్నారు. టీచర్సుకూడ ఆదేవనిగా అన్ని విషయాలలో కలుగజేసుకొని చదువు చెప్పటం మానుకొని రాజకీయాలలో, పంచాయితీ తగాదాలలో పడే వ్యవహారాలుకూడ ఉంటాయి. కాబట్టి ఈతప్పు వీరిదా, వారిదా, అనటం సరైనది కాదు. రాజకీయ కారణాలుగా ట్రాన్స్‌ఫర్సు చేస్తుంచే దానిని అరికట్టాలనేది ప్రభుత్వం సపూర్ణంగా అంగీకరిస్తుంది. దానికి ప్రయత్నం చేస్తున్నది కూడ. కాని ఫలితాలు చూస్తే అనుకొన్నంత మార్పులు రాకపోవచ్చును; అదికూడ నేను అంగీకరించటానికి సిద్ధముగా ఉన్నాను. డిపార్టు మెంటువారు రెండు మూడు సంవత్సరాలనుంచి అదేవనిగా సర్కులర్సు ఇచ్చి టీచర్సును ట్రాన్స్‌ఫర్స్ చేయకూడదవి, ఇంతకాలం ఉంచాలని, చెబుతున్నప్పటికీ ఆ ప్రకారం జరుగుట లేదని చివరిసారిగా మరొక ప్రయత్నం చేయాలని ఒక D. O. letter ఆన్ని పంచాయితీ సమితులకు, జిల్లా పరిషత్తులకు పంపించాను; దానికి సంబంధించిన భాగం చదివి వినిపిస్తున్నాను.

" .... In connection with the transfer of teachers it is being experienced that teachers are quite often transferred and at times in large numbers for consideration mostly other than administration. This has been a subject matter of great concern either during the discussions or during the question hour on the floor of both Houses of Legislature. In some cases I have obtained details. Such things throw a bad reflection on the tone and tenor of the administration in the Panchayat Raj Institutions, at the Zilla Parishad and Panchayat Samithi level. On one point I am clear and I want to lay it down categorically that the transfers of the teachers should not be effected after 15th June, that is, after the academic year starts. This is with the object of maintaining the continuity and stability of the studies in the school. It has also another objective, viz., to help the teachers in making arrangements for their own children. I would even like that the teachers may not be disturbed repeatedly to start with at least for a period of two years. We shall see later, depending on the

experience we gain and lay down some conditions in this context.

I am however aware that with all good intentions we all have certain inevitable cases where transfers have to be effected at any time during the course of the year mostly on administrative grounds and for disciplinary reasons. I am sure such cases would be few and far between. In such cases I would certainly like the Zilla Parishad Chairman and all the Panchayat Samithis to take necessary action but would however request them to kindly send me a note of such cases This will help me to understand the difficult circumstances under which you had to resort to these transfers and it will also equip me to defend such action on the floor of the Assembly or Council if at any time this is brought up there."

ఈ విధంగా నెల్లెంబరుమానంలో ఈ ఉత్తరం వ్రాయగలిగాను. మెల్లిగా మంచి వాతావరణం create చేయటానికి ప్రయత్నం చేస్తున్నాము. దీనికి గౌ. సభ్యులుకూడ దోహదం ఇవ్వాలి. అసలు ఈ సంస్థలకు ఎమ్యూకేషను తీసివేయాలని చెప్పేబదులు ఈ విధంగా చేస్తే బాగుంటుందని నేను సవినయంగా గౌ॥ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ వి. పశ్వేశ్వరరావు (మైలవరం): మంత్రిగారు ఇప్పుడు చదివిన D.O. letter copy గౌ. సభ్యులకు అందజేస్తారా?

డా. యమ్. చెన్నారెడ్డి: I shall place it on the Table of the House. ఈ టీచర్సు విషయంలో ఇక్కడ ఎక్కువ చర్చ రాకపోయినా తరువాత లెజిస్లేటివ్ కౌన్సిలుకు ఈ బిల్లు వెళ్ళినపుడు అక్కడ ఈ సమస్యపైన ప్రధానంగా దృష్టిపడుతుందని వారు చెబుతాను. అది ఆలోచించే ఒక official amendment ఇందులో అంగీకరించి House ముందు ప్రవేశ పెట్టాను

ఇంకొకవిషయంచెప్పారు. హరిజనసభ్యుడు హరిజన సంక్షేమ కమిటీలో తప్పని సరిగా సభ్యుడు కావాలివుంటే, దానిని ఇక్కడ గౌ॥ సభ్యులు చాలామంది బాధపడి దీని పాటువ ఆర్థము చేసుకోలేదు. కొంతమంది సభ్యులు Standing Committee లో ఉండటానికి విరాకరించి రాజీనామాఇస్తే వారిని పంచాయతీసమితులనుంచి తీసివేస్తారనే ఒక పాయింట్ మరచిపోయినారు. "Ex-officio Members" అని చెప్పేమాటవున్నది. ఇందులో 30 వ పేజీలో "If a person who is an ex-officio Member of the Standing Committee under sub-section (3), refuses to be a member of such Standing Committee or resigns such

membership or otherwise ceases to be such member such person shall, with effect from the date of such refusal, resignation or cessation, cease to be a member of the Panchayat Samithi.

ఈ మాట ఇంత కఠినంగా ఎందుకు చెప్పామంటే హరిజనసభ్యులు హరిజనసంక్షేమ స్టాండింగ్ కమిటీలో మెంబర్సుగా ఉండాలి. అట్లాగే సభ్యురాండ్రు జిల్లాపరిషత్తు సభ్యులుగా ఉండేవారు స్త్రీల సంక్షేమ కార్యక్రమాలు చూసే కమిటీలో సభ్యులుగా ఉండాలి. ఆవిధంగా ఉండము అని చెబితే అది మంచిదికాదు. దానికి ఉండే ప్రాధాన్యత చూపించాలని తప్పనిసరిగా వారుండాలనిఅవసరమయితే బయటనుంచి తీసుకొనిఅయినా సంక్షేమ కార్యక్రమాలు చేయటానికి అవకాశాలు ఉంటాయి, దానిపైన మనదృష్టిని కేంద్రీకరించవచ్చునని చెట్టారు. కాని ముగ్గురు నలుగురుగా సభ్యులు ఇది చాల అన్యాయంచేశారని చెప్పారు. ప్రత్యేకంగా ఈ Ex-officio member అనేది రెండు కమిటీలకు ఉన్నది. అదేవిధంగా "టీచర్సు కాన్‌స్టిట్యుయన్సీస్ నుంచి కౌన్సిలుకు ఎన్నుకోబడినవారు Educational Standing Committees లో ex-officio members గా ఎందుకు వేయరు, ఎలెక్షన్స్‌లో ఎందుకు నిలబడాలి. మాకుకూడ అనుభవం ఉన్నదికదా? అని అంటున్నారు. అయితే లెజిస్లేటివ్ కౌన్సిలులో ఒక గౌ. సభ్యుడు టీచర్సు కాన్‌స్టిట్యుయన్సీ నుంచి ఎన్నికయినారు; వారికి ఏమిఅనుభవం ఉన్నదని మనం అనవచ్చు. ఏమయినానరే వారియందు టీచర్సుకు విశ్వాసంఉండి, టీచర్సులో సంబంధం ఉండి, వారి మంచిచెడ్డలు తెలుసుకొనే అనుభవం ఉన్నవారికి ex-officio memberగా వేయకూడదువల్ల ఏమినష్టంవస్తుంది—అనేఆలోచన, ప్రభుత్వం అంగీకరిస్తుందని మనవి చేస్తున్నాము. అందువల్ల ఒక official amendment వారికి ex-officio members గా పెట్టుకోవాలని, ఎన్నికలకు పోవలసిన అవసరం లేదని అంగీకరించి ఈ బిల్లు ఎదుట ప్రవేశపెట్టబడినదని మనవిచేస్తున్నాము.

శ్రీకాకుళం జిల్లాకు చెందిన లక్ష్మణదాసుగారు హృదయ పూర్వకమైన ఆవేదనతో చాల తీవ్రమైన విషయాలు, మంచి విషయాలు చెప్పారు. అక్కడ రోజుకు రు 5/లుచొ॥ ప్రమాదం లెక్క వేశామన్నారు. అది ఎక్కడ జరిగిందో, ఎమిటో తెలియదు. ఆ లెక్కలు మంత్రిగారికి ఇచ్చామన్నారు. నేను ఇంకా ఆ జిల్లాకు వెళ్లేభాగ్యం కలగలేదు. బహుశా వారు నాకు ఇచ్చియుండరు. ఆవివరాలు నాకు తెలియవు. ఏ పంచాయితీ సమితి వారైనా ప్రభుత్వానికి అయిదు రూపాయలు వెలకట్టి inflated figures ఇచ్చి మేము ప్రమాదవశం చేయిస్తున్నాము—అని చెప్పితే లాభంలేదు అని నేనుకూడ వారితో ఏకీభవిస్తున్నాను. అవి తప్పులు అంకెలు. పంచాయితీ,సమితులు ఆ విధమైన స్వభావాన్ని మార్చు చేసుకోవాలి. యదార్థం చెప్పాలి. ఇది మేము చేయగలము లేక ఇది

సాధ్యంకాలేదు అంటే ప్రజలు అర్థము చేసుకుంటారనే విశ్వాసం నాకు ఉన్నది. అది ప్రతి పంచాయితీ సమితిలో పనిచేసే అనధికారులు, అధికారులు, ఆంగీకరించాలని చెప్పి లక్ష్మణ దాసుగారితో నేను ఏకీభవిస్తున్నాను. మేము 50 కోట్ల రూపాయల పని చేశామని చెప్పి వారని మోసము చేసే ఉద్దేశ్యము ఎవరికీ లేదని నేను స్పష్టంగా చెప్పదలచుకొన్నాను. మునం ఇచ్చిన అంకెలలో కొన్ని పొరపాట్లు జరుగవచ్చును. ఇవాళ స్టేటస్టిక్స్ డిపార్టు మెంట్ ప్రభుత్వము యొక్క లోపాలను కవర్ చేయటానికే ఉంటే, ఆ స్టేటస్టిక్స్ డిపార్ట్ మెంటును కాల్చి పెట్టాలని, స్టేటస్టిక్స్ డిపార్ట్ మెంట్ మినిస్టర్‌గా నేను మనవి చేస్తున్నాను. మా పధానం అదికాదు, ఉన్న విషయాలు తెలుసుకోవాలి, ఎదుటగా పెట్టాలి: సమగ్రంగా ఆలోచన చేసుకోటం మంచిదిగాని, మేము పనులు చేయకుండా వీవో ఫిగర్స్ చూపించి ప్రజలను మోసంచేస్తే—ఎన్నాళ్లు ఇది విలు స్తుందిः ఇది విలిచి ఎవరికి ఉపయోగ పడుతుందిः—అని చెప్పేది నేను సంపూర్ణంగా అంగీకరిస్తున్నాను. జిల్లా పరిషత్ మీటింగ్ జరుగుతున్నట్లు నోటీసులు అసెంబ్లీ సభ్యులకు ఎందుకు పంపటంలేదని అడిగారు. అట్లా నోటీసులు పంపించక పోవటం చాలా అసహ కరమైన విషయమని నేనుకూడ అంగీకరిస్తున్నాను. మేము డిపార్ట్‌మెంట్ వారిని మంద లిస్తున్నాము. నేను మినిస్టర్‌గా పనిచేస్తుంటే—సజెస్టేషన్ అమలుచేస్తున్నానని యీ వేదిక మీద చెప్పటానికి సంసిద్ధంగా ఉన్నాను. అనేక రూల్సు ఉంటాయి. ప్రొసీజర్ ఉంటుంది, మేము అటువంటివారిపై యాక్షన్ తీసుకొని సస్పెండ్ చేస్తే, ఇంతమందిపై ఎందుకు యాక్షన్ తీసుకొన్నారని మళ్ళీ యీ గౌరవ సభ్యులే యీ వేదిక మీద అడుగు తారు. అయితే అది ఏమాత్రం పొరపాటని నేను అనుకోటంలేదు. ప్రొసీజరల్ డిలేస్ తప్పనిసరిగా అవుతూవుంటాయి. ఒక్కొక్కసారి నిజంగా తప్పుచేశాడని తెలిసినా, అతడిని వెంటనే సస్పెండ్ చేయాలన్నంత, డిస్‌మిస్ చేయాలన్నంత మెటీరియల్ అక్కడ ఉన్నా, అతనిపై చర్య తీసుకోటానికి కొంత కాలం పడుతుంది. అతనినుండి వసూలు తీసుకోవలసి ఉంటుంది. పబ్లిక్ సర్వీసు కమీషన్ ఉంటుంది. వి. డి. ఓ లు పక్రమంగా తమ బాధ్యతలు నిర్వహించక పోవటాన్ని అసహ్యించుకోవలసిన, గర్హించవలసిన విష యంగా నేను అంగీకరిస్తున్నాను. మైనర్ ఇరిగేషన్ గురించి చాలామంది చెప్పారు. మైనర్ ఇరిగేషన్ గురించి శ్రీ లక్ష్మణదాసు గారు చెప్పిన విషయాలతో నేను అంగీకరించలేక పోతున్నందుకు విచారిస్తున్నాను. మైనర్ ఇరిగేషన్ ఎక్కువ ఏమి జరిగాయన్నారు, మూడవ పంచవర్ష ప్రణాళికలో మైనర్ ఇరిగేషను 18 కోట్ల 46 లక్షల రూపాయలు ఉంటే అంతకు మించి యింకోవదికోట్ల రూపాయలు అద నంగా పెట్టుకోటానికి—అందుకో 8 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం వర్డకే. 7 కోట్ల రూపాయలు (305 కోట్ల రూపాయలమీద అదనంగా ప్లానింగ్ కమీషన్ మొత్తం కేంద్ర

ప్రభుత్వం ఇవ్వటానికి అంగీకరించింది. ఇప్పుడున్న దేశ పరిస్థితి దృష్ట్యా, మైనర్ ఇరిగేషన్‌కు ఇంకా అదనమైన మొత్తాలు ఇవ్వాలనే ఆలోచన కేంద్రప్రభుత్వానికి ఉన్నది. పిచ్చిగా దేశమంతా ఆడ్డకోలుగా తిరుగుతున్న ఎం. ఐ. సూపర్ వైజర్సును ఒక చోట పెట్టి పంచాయితీ సమితి స్టాండింగ్ కమిటీ అజ్మాయిషీక్రింద (ఇంకా హెచ్చుడబ్బు కేటాయించి) వారి చేత పనులు చేయిస్తుంటే ఇది అన్యాయం ఎట్లా అవుతుందిా ఈ ఎం. ఐ, సూపర్ వైజర్సు చేసే పని స్టాండింగ్ కమిటీవారు చేసే పనికి తోడవుతుంటా లేదా అన్నది ఆలోచించాలని మనవి చేస్తున్నాను. మైనర్ ఇరిగేషన్ పంచాయితీ సమితులకు జిల్లా పరిషత్‌లకు ఇవ్వటం వల్ల అన్యాయం జరిగిందని, లాభం జరగటం లేదని అనటం సరైంది కాదు. పంచాయితీ సమితి స్టాండింగ్ కమిటీ సభ్యులు శ్రద్ధ తీసుకోక తమ బాధ్యత సరిగా పాటించక,—వని చేయకుండానే చెరువు బాగుఅయిందని చెప్పే దొంగ రిపోర్టులు వస్తే దానిని చూచుకోక,—తప్పుడు లెక్కలైనవరే అంగీకరించే పరిస్థితి వస్తే యీ పంచాయితీ రాజ్యంవల్ల యీ అధికార వికేంద్రీకరణ విధానం వల్ల ప్రయోజనం ఏమిటని అడుగుతున్నాను. "ఇదిగో మీకు డబ్బు ఇస్తున్నాము; ఆఫీసర్సును ఇస్తున్నాము. మీరు పనులు చేయించండి. చేసిన పనులు పర్యవేక్షణ చేయండి; ఇంకా అదనంగా పనులు చేయించండి; ఫలితాలు అధికంగా తీసుకురండి అని మనం వారిని కోరుతున్నాము. ఈ యాక్టును అమెండ్ చేసి వారికి ఇంకా ఎక్కువ అధికారాలు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము. ఏ సమితిలోనైనా అక్రమాలు అన్యాయాలు జరుగుతుంటే, వాటిని గౌరవ సభ్యులు నా దృష్టికి తీసుకువస్తే, ప్రభుత్వం విచారణచేసి, అవిధంగా జరగకుండా చేయటానికి తప్పకుండా శ్రద్ధ తీసుకొంటుంది.

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ : పంచాయితీసమితి మైనర్ ఇరిగేషన్ పనుల జాబితా తయారు చేసి, అది స్టాండింగ్ కమిటీలో పాస్ చేసిన తర్వాత జిల్లా పరిషత్‌కు పంపించ బడుతుంది. పరిషత్‌మంది మూడునెలలకో ఆరు నెలలకో అది వచ్చిన తర్వాతగాని యీ మైనర్ ఇరిగేషన్ పనులు చేయటానికి వీలులేని పరిస్థితి ఉన్నది. ఆ ఇబ్బందులవల్ల మైనర్ ఇరిగేషన్ కొరకు ఉన్న డబ్బుకూడ ఖర్చు పెట్టలేని పరిస్థితి ఉన్నది. శ్రీ కాకుళం జిల్లాలో మాటికి 70 వంతులు మైనర్ఇరిగేషన్‌మీద ఆధారపడి ఉన్నది. అది జమిందారీ ప్రాంతాలుగల జిల్లా. మంత్రిగారు ఆ జిల్లా పర్యటనచేసి అక్కడ ఎంత వరకు మైనర్ ఇరిగేషన్ పనులు అయినవి, ఆ ఛాన్సస్ ఎంతవరకు బాగుచేశారు, అన్న విషయం తెలుసుకొంటే వారు వాకో స్పష్టంగా వివరిస్తారని నేను భావిస్తున్నాను.

డా. ఏం. చెన్నారెడ్డి : శ్రీ లక్ష్మణదాసుగారు చాలా పాతకాలపుమాట మాట్లాడుతున్నారు. దాంట్లో యీ మధ్య అనేకమార్పులు జరిగినట్లు వారికి తెలియక ఆ విధంగా మాట్లాడుతున్నారేమోనని నేను అనుకొంటున్నాను. మైనర్ ఇరిగేషన్‌వర్క్సు, కలెక్టర్ రెవిన్యూబోర్డు చేసే పద్ధతి పోయి, జిల్లాపరిషత్‌లకు సమితులకు అప్పగించడమే [illegible]

యితీ సమితి స్టాండింగ్ కమిటీ చేసింది తిరిగి జిల్లాపరిషత్ స్టాండింగ్‌కమిటీ విచారించాలనేది కూడ మంచిదికాదని భావించి, పంచాయితీసమితి పరిషత్ ఆనుమతి పొందకుండానే 5 వేల రూపాయలవరకు మైనర్ ఇరిగేషన్‌వర్క్స్ చేయటానికి అధికారము యిచ్చి, అందుకు ఎక్‌స్ట్రా స్టాఫ్‌కూడా ఇచ్చి పనులు చేయిస్తున్న సంగతి బహుశా లక్ష్మణదాసుగారికి తెలియకుండా అంటున్నారని నేను అనుకొంటున్నాను. శ్రీకాకుళం జిల్లా పరిస్థితి నాకు తెలుసు. ప్రభుత్వం ఇప్పుడు ఇచ్చిన డబ్బుకూడ సరిపోనంతటి వాల్యూమ్‌లో అక్కడ మైనర్ ఇరిగేషన్ సోర్సెస్ ఉన్నవి. మైనర్ ఇరిగేషన్‌వర్క్స్ పంచాయితీ సమితులకు ఇస్తే హెచ్చుగా పనులు జరుగుతాయనే ఉద్దేశ్యంతో సమితి స్టాండింగ్ కమిటీలకు మేము సంపూర్ణమైన అధికారం ఇచ్చాము. ఇప్పుడు ఇచ్చిన అధికారం చాలదని, ఇంకా అదనమైన అధికారాలు ఇవ్వాలని గౌరవసభ్యులు అనుభవముతో చెబితే, ప్రభుత్వం తప్పకుండా ఇంకా అదనమైన అధికారాలు ఇవ్వటానికి పూనుకొంటుందని నేను విశ్వాసం కలుగజేస్తున్నాను. కార్డు పిస్టమ్‌వల్ల ఎరువుల పంపకం విషయంలో కొంత చిక్కు కలిగినమాట యదార్థమే. అవవనరంగా కొన్ని పొరపాట్లు జరుగుతున్నవి. కాల్షియమ్ నైట్రేట్ కావలసినంత ఉన్నది. కొందరు తెలియకుండా దానికికూడా కార్డు ఇస్తున్నారు. ఇప్పుడు కార్డు పిస్టమ్ కేవలం అమోనియమ్ సల్ఫేట్‌కొరకే ఉంది. కాల్షియమ్ నైట్రేట్‌లోకూడ నైట్రోజన్ ఉన్నదనే మాట మనం రైతులకు నచ్చచెప్పాలి. కాల్షియమ్ నైట్రేట్ యీనాడు దేశంలో కావలసినంత ఉన్నది. అమోనియమ్ సల్ఫేట్‌కొరత ఉన్నమాట నిజమే. అమోనియమ్ సల్ఫేట్ లేకపోతే నైట్రోజన్‌యే దొరకదనే భావం సరైనదికాదు. పనులలో చాలా మంది స్టాఫ్‌కు పనిలేకుండా తిరుగుతున్నారన్నారు. ఇప్పుడు పని లేకుండాఉన్న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ చేతినిండా పనిచేయటానికి పూనుకొంటే సంతోషమే. ఉదాహరణకు ఇండస్ట్రీస్ ఎక్స్‌టెన్షన్ స్టాఫ్ సరిగా పనిచేయటంలేదు. వారికి పని మనం ఇవ్వటంలేదు. అది వారి తప్పుకాదు. వారికి పని మనం కల్పించలేమనుకొన్నప్పుడు ఆ స్టాఫ్‌ను తగ్గించటానికి మనం ఆలోచన చేస్తున్నాము. ఈ మాసంలో దానికి ఒక తుది నిర్ణయం తీసుకొనేటటువంటి స్టేజ్ వచ్చింది. ఎంత స్టాఫ్‌ను తగ్గించుకోవాలి ? ఉన్నస్టాఫ్‌కు పని ఎంత ఇవ్వాలి ? అనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నది. ఖాదీబోర్డువారు మహరాష్ట్రంలో రెండు కోట్ల రూపాయలు ఆర్థిక సహాయముచేసి చిన్న చిన్న పరిశ్రమలు అభివృద్ధికి ప్రోత్సహిస్తున్నారు. సబ్బులు, మానెలు, దంపుడు బియ్యంకు సహాయం చేస్తుంటే—దంపుడు లేదు; బియ్యము లేకుండా వారు ఇచ్చిన డబ్బులాంటా అధోగతిగా పోతున్నది. పరోక్ష దయం పేరు మీదనో, మరొక పేరుమీదనో యీ డబ్బును ప్రజలందరూ కాజేస్తున్నారని మనమందరం బాధపడుతున్న సందర్భమున యీ వాడు ఖాదీబోర్డు చైర్మన్‌గా ఉన్న మిత్రులు తిమ్మారెడ్డిగారు "ఈ పంచాయితీ సమితులను ఎందుకు వినియోగించుకోకూడదు ?

యిందులో ఉన్న ఆఫీషియల్స్‌ను, నాన్ ఆఫీషియల్స్‌ను, వారి శక్తిని పలుకుబడిని, వారి యొక్క అజ్మాయిషీ చేసే శక్తిని ఉపయోగించుకొందామని చెప్పే పద్ధతిన'' ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేశారు. వారు చేసిన సూచనలు ప్రభుత్వం అంగీకరించిందనే విషయం కూడ గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ఇప్పుడున్న స్టాఫ్, ఎక్స్‌టెన్షన్ స్టాఫ్ పనికిరాదనే మాటనుమాత్రం నేను ఒప్పుకోము. ఎక్స్‌టెన్షన్ స్టాఫ్‌కు సరైన పనిలేదనే మాటనే నేను ఒప్పుకోటానికి తయారుగా ఉన్నాము. కొంత కోఆర్డినేట్ చేసి, ఎఫెక్టివ్‌గా ఆర్గనైజ్ చేసి అనవసరమైన స్టాఫ్‌ను తగ్గించి వ్యవహారం చేసేది ప్రభుత్వ ఆలోచనలో ఉన్నదని యీ హౌస్‌కు తెలుపు కొంటున్నాను. Roads గురించి చెప్పారు. Roads పంచాయితీ సమితికి ఎందుకు యిస్తున్నారు ? వాటికి డబ్బులేదు అంటున్నారు. జిల్లా పరిషత్‌లు గాని, పంచాయితీ సమితులు గాని State Highways department లో టోలెడంత డబ్బు ఉన్న దనే భ్రమ పడకూడదని మనవి చేస్తున్నాను. రోడ్సుతో సహా ఆ డబ్బుకూడ వారికి యిస్తాము అని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలోనే కాదు, భారత దేశం అంతటా రోడ్లకు కావలసిన డబ్బు పెద్ది జాలడం లేదు. మూడవ ప్రణాళికలో, ఈ రాష్ట్రంలో రు 128 కోట్లు అయినా పెట్టుకోవలసిన కార్యక్రమం ఉంటే 8 కోట్లు రూపాయలు మాత్రమే క్రొత్త రోడ్లు కొరకు పెట్టుకో గలిగాము. Maintenance కొరకు 4 కోట్ల రూపాయలకు మించి పెట్టుకో జాలడం లేదు. జిల్లా పరిషత్‌లకు పంచాయితీ సమితులకు ఆవ్ని టికి కలిసి maintenance of roads కు కావలసినంత డబ్బు యివ్వజాలడంలేదు. ఆ దెక్కలో చూడాలి గాని పంచాయితీ సమితులకు ఇచ్చినందువల్ల నిరుపయోగం అవు తుంది అనుకోడానికి వీలులేదు. తెలంగాణాలో Primary Schools అన్నీ Government buildings వాటి maintenance కు కూడ యివ్వాలి గాని, school buildings మాత్రమే అప్పజెప్పారు. వాటివి మేము ఎట్లా maintain చేయాలి అంటే వానిని పరికింప చేసి వాటి maintenance కు budget లో ఉండే డబ్బును తప్పకుండా P. W. D. నుంచి తీసి వారికి ఒప్పజెప్పేందుకు ప్రభుత్వం ఆలోచన చేసి నిర్ణయం చేసుకున్నదని కూడ మేము మనవి చేస్తున్నాను. Roads యిచ్చినంత మాత్రాన పంచాయతీ సమితి వారు అంటే దిక్కులేనివారు, బజారులో తిరిగేవారు. వీరికి గతిలేదు అని ఒకచిత్రం చిత్రించేటట్లుగా ఈ మాటలు చెప్పినంతమాత్రాన నేను అంగీకరించకుండా ఉన్నాను. ఈ విషయాలను కూడ జ్ఞాపకంపెట్టుకొని ఎక్కడెక్కడ డబ్బు ఏవిధంగా దొకకాతుందో వాటన్నిటిని పూర్తిచేసుకోడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేసి వనరులు యిచ్చి తగిన డబ్బు యిస్తుందని మనవిచేస్తున్నాను. confidential reports officers యివ్వకూడదు అన్నారు. పంచాయితీ సమితులు బాగు

కావాలని అనధికారులకు అధికారాలు రావాలి. వారి స్థోమతు పెరగాలి; అని ఒకవ్రక్క అంటూ confidential reports వ్రాస్తే మంచికాదని కొందరు, వారు తప్పకుండా వ్రాయాలని కొందరు అన్నారు. నేను దానిని గురించి ఎక్కువగా చెప్పదలచుకోలేదు, కోర్టులో interim orders యివ్వడానికి చేస్తే యిది ఎందుకు అడ్డం వేస్తున్నారు అని ఒక పెద్దమనిషి బాధపడ్డారు, బహుశః ఆయన ప్లీడరుగారేమో అందుచేత ఆయనకు అట్లా అనిపించింది. గాని నిజానికి ఈనాడు పంచాయతి రాజ్‌యొక్క Secretariat లో నగంపని Law Department చేస్తుంది. మిగతా నగం పనిలో శ్ పని కోర్టులలో జరుగుతూ వుంటుంది. High Court యొక్క jurisdiction ను ఎవరూ కాదన లేరు. High Court jurisdiction ను శరసా వహించడానికి ప్రభుత్వం ఎన్నడూ కాదనలేదు. Constitution కు అధికారం లేదు. ప్రభుత్వ ఉద్దేశంకూడ అదికాదు అని మనవి చేస్తున్నాను. ఈవిధంగా దీనిని simplify చేసి పనిలో ఆచరణలో ఇబ్బందులు లేకుండా చేయడానికి చేపట్టబడింది చర్య తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను. Scheduled tribes కు representation యివ్వాలి అన్నారు. కొందరికి అర్థంకాలేదు. Scheduled tribes యొక్క సంఖ్య సరిగ్గా లేకపోతే హరిజనులకు మరొక seat యిస్తాము అన్నాముగాని వీరి seat తీసి వారికి యివ్వడం అనేదేమి లేదు. ఇదివరకు ఉన్నదానిలో మార్పుఏమి చేయలేదు. 5 సంవత్సరాలు 5 సంవత్సరాలు సంగతి నేను చెప్పదలచుకోలేదు. వావిలాల గోపాలకృష్ణయ్య గారికి ఉండే అభిప్రాయాన్ని గురించి యిప్పుడు చర్చిస్తే లాభంలేదు. House లో ఉండే గౌరవసభ్యులందరికి ఏకగ్రీవంగా ఈ అభిప్రాయం ఉన్నందుకు నేను సంతోషిస్తున్నాము. ప్రభుత్వం కూడ ఒకే సౌలభ్యాన్ని దృష్టిలోపెట్టుకొని 5 సంవత్సరాలకు ఒకసారి ఈ ఎన్నికలు జరపాలని అనుకొన్నది. 5 సంవత్సరాలకు ఒకసారి జనరల్ ఎన్నికలు జరిగితే దేశమంతటా ఎన్నికల హడావిడి లేకుండా మంచిగా ఉంటుంది. కొంతవేయినా విర్మాణాత్మకంగా పనిచేయడానికి వీలు ఉంటుందనే ఉద్దేశ్యంతోనే యిది చేయబడ్డదికప్ప మరొకటి కాదు. "Social welfare funds, equalization funds మిగతా funds అన్ని through Zilla Parishad యిస్తారు. నేరుగా ఎందుకు యివ్వకూడదు ?" అన్నారు. నిజమే. దానిపైన ఆలోచన చేస్తున్నాము. ఈ మధ్య కేంద్రప్రభుత్వ Ministry of Community Projects వారు శ్రీ సంతానంగారి అధ్వర్యంలో ఒక కమిటి ఏర్పాటుచేశారు. వారుకూడా ఈవిషయాలమ ఆలోచన చేస్తున్నారు. వంతానం కమిటీవారి నివేదికవచ్చిన తరువాత రాష్ట్రప్రభుత్వం ఆలోచనచేసి ఈ విధమైన మార్పులు వీటితోపాటు యింకా అనేక మార్పులు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదని మనవి చేస్తున్నాను. పి. వి. రమణగారు చాల కోపంగా అన్నారు. "ముందు ఈ decentralisation, Primary Health Centres ఎన్ని ఉన్నాయో అవి

తప్పులు లేకుండా ఉన్నాయని నేమ ఎప్పుడూ అనలేదు. Decentralisation జరగడం లేదు. అని దీనివిబట్టి వారు అనుకుంటే —ఏ primary health centre కొరకు వారు బాధపడు తున్నారో నాకు తెలియదు. కొన్నిచోట్ల తప్పులు జరుగవచ్చు discretion లో తప్పు చేయవచ్చు పొరపాటు చేయవచ్చు కొన్ని rules ఉన్నాయి. Primary health centre కొరకు తీర్మానం ఈ విధంగా జరగాలి. ఇంత డబ్బు యివ్వాలి, యింత భూమి యివ్వాలి. ఈ విధంగా చేయాలి, District Medical Officer ఒప్పుకోవాలి, అని ఈ షరతులన్నీ పూర్తిచేయవలసియున్నది. ఒకసారి తీర్మానంచేసి మళ్ళీ మార్చేటటువంటివి కొన్ని అనుభవంలో మాదృష్టిలోకి వస్తున్నాయి, అటువంటి దానిని గురించి ఎట్లా విచారణలు జరగాలి అనే విషయంకూడ ఆలోచనలో ఉన్నది. గౌరవనీయ సభ్యులు ఒక road గురించి గానిఒక primany health centre గురించి బాధపడి ఒక బావి, ఒక చిన్నచెరువు repair గురించి బాధపడి యిది decentralisation కాదనుకుంటే—అసెంబ్లీలో ఉండే సభ్యులు, దేశంయొక్క సర్వస్వాన్ని చేతులలో పెట్టుకొని, తమ అధిపత్యాన దేశంయొక్క వ్యవహారాలు నడిపిస్తూ ఉండేటటువంటి వారు చెప్పవలసిన మాటలు కావేమోనని వారు అనిపిస్తూ ఉన్నది. ఇటువంటివి ఏమైన సమస్యలుఉంటే తప్పకుండా ప్రభుత్వానికి పంపించండి, కాయశక్తులా వాటిని సవరించి చిక్కులు లేకుండా చేయడానికి మేము ప్రయత్నంచేస్తాము అని మనవిచేస్తున్నాను. ఎంతమంది experts ను చూడాలి అని పేట బాపయ్యగారు చాలవేపు అవస్థపడ్డారు. చుట్టాలను భోజనానికి, టిఫిన్‌కు ఎంతమందివి పిలవాలి అని బాధ పడ్డట్లుగా ఎవరిని పిలిస్తే ఏమి అనుకుంటారో, ఎవరిని పిలవకపోతే ఏమి అనుకుంటారో, వారి సంఖ్య పెట్టాలి అని పేట బాపయ్యగారి బాధ. ఒక రోగం వచ్చింది. ఈ pest control ఏవిధంగా జరుగుతుంది అనే సంగతి అడ్డుడ ఉండే Agricultural Extension officer కు చెప్పే స్థోమతు ఉండదు. State Plant Protection officer ను పిలిపించాలి అనుకున్నప్పుడు పంచాయితీ ప్రెసిడెంటుకు ఆయనను పిలిచే అధికారం ఉండాలి. ఆయన ఈ చర్చలలో పాల్గొనడానికి వీలు ఉండాలి. అవసరం అయితే ఆయనకు ఖర్చులు యిచ్చుకొని T. A. Bill యిచ్చే అధికారం కూడ ఉండాలి. ఇటువంటి సౌకర్యం కలిగించడం తప్ప మరెవరినో పిలిపించుకోవాలి, ఎవరినో తగ్గించుతాము అని బాధ పడాల్సిన అవసరం ఏమి లేదని మనవి చేస్తున్నాను. Standing Committee elections గురించి చాలమంది చెప్పారు, Direct election తరువాత అందరి దృష్టిని ఆకర్షించింది Standing Committee election. Proportional representation, non-transferable vote అనే మాటలు ఒప్పుకున్నమాట నిజమే. ఒక్క గుంటూరుజిల్లా పరిషత్‌లో తప్ప యింకెక్కడా కూడా బాధ కలగడం లేదు అని ప్రభుత్వం అనుకున్నది. దానిలో arguments కు అవకాశాలు ఉన్నాయని వేమ మొదట్లోనే మనవి చేశాము. మీల

సంక్షేమ శాఖలో సమర్థులు ఉండకూడదని నా అభిప్రాయం కాదు. Finance లోనో మరొక దానిలోనో ఉండడానికి నాకు యిష్టం ఉంటే ఎందుకు నన్ను అక్కడ పడేశారు అని కె. ఎల్. నరసింహారావుగారు రీజియనల్ కమిటీలోనో, మరెక్కడనో చెప్పినట్లు నాకు జ్ఞాపకం. మేము కావాలి అనుకొన్నదానిలో ఉండడానికి వీలులేదు కాబట్టి అది మార్చాలి అని చెప్పే వాదనలో బలం ఉన్నదని నేను అంగీకరిస్తున్నాను. ఆవిధమైన ఆలోచన లేనప్పుడు ఆ అభిప్రాయం సరికాదు అని ప్రభుత్వం చెప్పేది. అయితే ఈమాటలు అన్నీ ఆలోచన చేసిన తరువాత ప్రభుత్వం అంగీకరించి proportional representation non-transferable vote లో standing committee ఎన్నికలు జరుపుకొనే దానికి నేను official amendment House ముందర పెట్టాను అని మనవి చేస్తున్నాను. Standing Committee లో ప్రత్యేకించి అసెంబ్లీ కౌన్సిలు సభ్యులు పార్లమెంటు సభ్యులు జిల్లా పరిషత్తులో ex-officio members గా ఉండడానికి, అధికారంలోకి కావడానికి వీలు లేనటువంటి సందర్భాలు ఉన్నాయి. పంచాయితీ సమితిలో ఎట్లా యిద్దరు co-opted members ను పెట్టుకున్నామో ఆవిధంగానే పెట్టుకోవాలనేది Joint Select Committee లో అంగీకరించిన విషయం. 16 అక్టోబరునాడు జరిగిన Joint Select Committee proceedings లో 59 వ page లో ఈవిధంగా ఉన్నది.

"The Chairman put the question before the members,—whether in Zilla Parishad there should be two more co-opted members as in the case of Panchayat Samithis. The consensus of opinion was that there should be co option in Zilla Parishads on the same lines as it is obtaining in Samithis.

The committee decided to have two more members co-opted at the Zilla Parishad level, provided the members to be so co-opted were residents of the district and were not otherwise disqualified."

ఇది Joint Select Committee వారు అంగీకరించిన విషయం కాని చివరికి కొందరు కోపంగా కొందరికి బాధగా ఉంటే వద్దుకోవడానికి వీలు ఉంటుందేమోనని proportional represention పద్ధతిమీద Standing Committee election పెడదాము అంటే అదికూడ అంగీకరించని పరిస్థితులలో ఉన్నారు. అందువేత అది యిది అంతా తీసివేయడం జరిగింది. అది న్యాయమైన విషయం కాదు అని నాకు తెలుసు. కాని ఒక్కొక్కసారి రాజీచేసుకొని వద్దుకునే ధోరణిలో చేసుకోవలసిన పనులుగా ఉంటాయి. కాబట్టి అది చేయబడ్డది. ఈ వాదు proportional representation పెట్టాలని ఆనాడుకూడ మనవిచేశాను. దానికి ప్రయత్నం చేశాను. Proportional represen-

tation వద్దని అంగీకరించే అవకాశం దొరికితే దానితోపాటు దీనినికూడ పెడతాను అని record లో లేదునావి Joint Select Committee ముందు మనవిచేసుకున్న వంగతి జ్ఞాపకం చేస్తున్నాను. జిల్లాపరిషత్‌కు యిద్దరిని co-opt చేసుకునే official amendment కూడ ప్రవేశపెట్టబడ్డది అని నేను మనవి చేసుపంచున్నాను. గౌరవసభ్యులు చాలా విషయాలు తెలియజేశారు. శాసనసభ్యులు ఎందుకని Standing Committees కి ఆటోమేటిక్‌గా మెంబర్సు కాకూడదు అన్నారు. ఆవిధంగా చేయడం మనకే వామోషిగా వుంటుందేమోనని నాకు అనిపిస్తు వుంటుంది. అట్లాగే తన నియోజక వర్గములోనున్న పంచాయితీ సమితులన్నింటిలోకూడ శాసన సభ్యుడు ఎందుకు వుండకూడదు అన్నారు. అప్పుడు వారు తమ బాధ్యతలకు పూర్తిన్యాయం చేకూర్చగలరా ? అనే విషయం యోచించాలి. ఆంతేగాక, ఆచరణలో యింకా యిందులో చాలా చిక్కులు వస్తాయి. కనుక దీనిని అంగీకరించలేక పోతున్నాము.

గౌరవసభ్యులు యింకా చాలా విషయాలను చెప్పారు. ఇంతకముందు నేను మనవి జేసినట్లుగా యింతకంటే అధికంగా యిప్పుడు నేను సమయం తీసుకుంటే మళ్ళీ సాయంత్రం కూడా కూర్చోవలసి వస్తుందేమోనని నా భయం. కనుక వీటిని అంగీరించ వలసినదిగా సభ్యులమ తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ వి. సత్యవారాయణ : ఆధ్యక్ష, మంత్రిగారు సెప్టెంబరులో సర్కులర్ పంపించిన తరువాతకూడా అనేక జిల్లాపరిషత్తులలో, ముఖ్యంగా పశ్చిమ గోదావరిలో సంవత్సరం మధ్యలో అనేకమంది ఉపాధ్యాయులమ కేవలం రాజకీయ మిషతో transfer చేస్తున్నారు. ఇటువంటి అవ్యాయాలు జరగకుండా యికనైనా ప్రభుత్వం చూస్తుందా ? అని అడుగుతున్నాము.

డాక్టర్ యం. చెన్నారెడ్డి : వివరాలు అందజేయ వలసిందిగా సభ్యులను కోరుతున్నాము. తప్పకుండా పరిశీలిస్తామని మనవి జేస్తున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : శాసనసభ్యులు తమ నియోజకవర్గములోనున్న అన్ని జిల్లాపరిషత్తులకూడ సమీచేయటానికి సంపిద్ధత తెలిపితే అందుకు తమకేమీ అభ్యంతరం లేనట్లుగా మంత్రిగారు చెప్పారు. అలాగే ఓటింగు హక్కునుకూడా యివ్వటానికి ప్రయత్నిస్తారా?

శ్రీ జి.పి. వెంకన్న : ఒక విషయాన్ని మాత్రం తిరిగి ఆలోచించవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాము. డైరక్ట్, యిన్‌డైరక్ట్ వర్గములకు మధ్య మార్గంగా పంచాయితీ సభ్యులతో వారిని ఎన్నుకొనేట్లు చేస్తే బయటవున్న ప్రజానీకం కొంతవరకు సంతోషపడటానికి అవకాశంవుంటుంది. పునఃపరిశీలిస్తారా ?

The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill 1962

శ్రీ టి. కె. ఆర్. శర్మ: జిల్లాపరిషత్తులో స్టాండింగ్ కమిటీలకు అధ్యక్షులుగా జిల్లాపరిషత్ చైర్మనులే ఉండవలయునన్నదానికి సంబంధించి సవరణ తీసుకురావలయునని యోచించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి: ప్రత్యేకంగా సలహాను తీసుకొనడానికి జిల్లాపరిషత్తు అధ్యక్షులుగాని, సమితి అధ్యక్షులుగాని స్టాండింగ్ కమిటీలకు ఎవరినైనా ఆహ్వానించవచ్చునని, వానికి T. A., D A. యివ్వవచ్చునని వుంది. అయితే యిందులో ఎవరా experts అనే సందేహం ఉంది. వారు ప్రభుత్వ అధికారులు అనే సవరణ తీసుకువస్తారా?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: ఆయా జిల్లాపరిషత్తు, సమితి వీలులోనేతప్ప జిల్లా వ్యాపితంగా తమఇష్టంవచ్చినట్లుగా ఉపాధ్యాయులను ట్రాన్స్‌ఫర్ చేయటానికి వీలు లేదు. కావి, యీ ప్రివిలేజ్‌ను కొన్నిచోట్ల అతిక్రమించుట జరుగుచున్నది. దీనిగూర్చి ఆలోచించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ పి. కె. నారాయణరెడ్డి: ప్రభుత్వం యిచ్చిన స్టాటిస్టిక్స్‌లో కొంతగందర గోళం వుంది. B. D. O ల క్రింద progress assistant కూడా తప్పుడు లెక్కలు యివ్వడానికి అవకాశముంది. డిస్ట్రిక్ట్ స్టాటిస్టిక్స్ ఆఫీసర్ క్రింద వీటినివుంచితే స్టాటిస్టిక్స్ సక్రమంగావస్తారేమోనని అభిప్రాయముంది. దీనినిగూర్చి ఆలోచిస్తారా?

శ్రీ. కె. యల్ నరసింహారావు: క్లాజు 14 క్రింద ఒక సవరణ తీసుకువచ్చాడు. అందులో సమితి అధ్యక్షుడు గనుక అవసరమనుకుంటే ఎవరినైనాసరే సమావేశానికి పిలిచి వారియొక్క సలహాలను పొందడానికి అవకాశముంది. అలా vague గా ఎవరినిబడితే వారిని ఆయన expert గా భావించి పిలవడం గాకుండా సమితి మొత్తం ఒకరిని expert అని నిర్ణయించి వారిని పిలిపించి ఉపన్యాసం ఏర్పాటుచేసుకుంటే బాగుంటుంది. ఆవిధంగా ఏర్పాటుచేయడానికి యోచిస్తారా?

శ్రీ ఎమ్. వి. రాఘవరావు: ఇదివరకు తయారుచేసిన రూల్సులో పంచాయతీసమితి ప్రెసిడెంటు సమితిలో ఎవరినైనామెంబరును సబ్సైంటు చేయడానికి అవకాశముంది. దానినితొలగించవలసిందిగా నేను కోరాను. దానిని మంత్రిగారు ఒప్పుకున్నదీ లేదీ చెప్పవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ పి. నారాయణరెడ్డి: శాసనసభ్యులు తమ నియోజకవర్గములోని ఒకపంచాయతీ సమితిని select చేసుకోవాలని చెప్పారు. అయితే వారి ఆ అయిదు సంవత్సరాల సభ్యత్వకాలంలో అప్పుడప్పుడు వాటిని మార్చుకుంటూ ఉండవచ్చునా: తరువాత అయినెంత

వరకు ఎన్నికలు కాకపోతే కలెక్టరు స్వాధీనం చేసుకోవచ్చన్నారు ఆతరువాత కలెక్టరు ఎంతకాలం తన స్వాధీనంలో అట్టిపెట్టుకోవలయునో చెప్పలేదు. దీనిని గూర్చి యోచిస్తారా?

శ్రీ పి. వెంకటరావు (చెయ్యేరు): Individual members యొక్క rights గూర్చినేను యించాక ప్రస్తావించాను. ఇపుడు రికార్డులు చూడడానికి కూడా అవకాశం లేక పోతున్నది. దానిని సవరించడానికి మంత్రిగారు యోచిస్తారా?

శ్రీ పి. వెంకటరెడ్డి (ఉదయగిరి): అధ్యక్ష! మంత్రిగారు ఒక సభ్యుని నియోజక వర్గంలోవుండే 1_2 సమితులలో ఏదో ఒక సమితిని మాత్రమే చూచి చేసుకోవాలని అందులో తెచ్చారు. ఉదాహరణకు నా నియోజకవర్గంలో మూడు సమితులున్నాయి. నేను ఏదో ఒక సమితి చూడ్ చేసుకుంటే మిగతా రెంటికి సరైన న్యాయం చేయడానికి అవకాశం వుండదు. ఎం.ఎల్.ఎ.లు జిల్లాపరిషత్తుతో వుంటారు కాబట్టి పాల్గొనకపోయినా అంత బాధలేదు కాని సమితి లెవెల్‌లో ఎం.ఎల్.ఎ.లు పాల్గొనడం మంచిది. ఒక సమితిలోనే వుండాలంటే మూడవ వంతు ప్రాతినిధ్యం మాత్రమే వచ్చినట్లవుతుంది. అందువల్ల ఆ ఏరియాలోవుండే సమితులన్నిటిలోను పాల్గొనడానికి ఓటింగు పవర్సు ఉపయోగించడానికి అవకాశం కల్పించేందుకు ఆలోచిస్తారా?

శ్రీ జి. పి. కొండయ్య: సమితులలో కో-ఆప్షనుద్వారా 6 మంది సభ్యులు వస్తారు, వారికి ఓటింగు పవర్సుకూడ యిస్తున్నారు. నా ఇన్‌ఫర్‌మేషను ప్రకారం అది సద్వినియోగం కాకపోగా దుర్వినియోగమవుతున్నది. ప్రసిడెంటు కావాలని అనుకున్న ఒకాయన ఆయన కున్న ఇద్దరు కార్యకర్తలను మెంబర్సుగా చేర్చుకున్నారు. ఇంకొక ప్రాంతంలో యింకొకాయన తన తల్లిని, కార్యకర్తను వత్యులుగా చేసుకున్నారు....

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి: ఆయా శాసనసభ్యులు ఏదైనా సమితిలో ఓటింగు హక్కుతో పాల్గొనవచ్చునని యీ అమెండుమెంటులో వున్నది. అది 1964 నుంచి అమలులోనికి వస్తుందంటున్నారు. అట్లాకాకుండా 62 నుంచే అమలులోకి వస్తుందని వివరిస్తారా?

శ్రీ కె. వి. నారాయణరెడ్డి: టీచర్సు ట్రాన్సఫర్సు విషయంలో వారిమీద పెత్తనం వమితి ప్రసిడెంటుకు వుండకూడదంటే మంత్రిగారు బాధపడ్డారు. గత సంవత్సరం గుంటూరు జిల్లా కొమ్మమూరుతో మొదలుపెట్టి 15 మంది టీచర్సులో 18 మందిని ఒకే వెంతో ట్రాన్స్‌ఫర్ చేసారు. యీ ట్రాన్సఫర్సు ఆర్థంలేకుండాకూడ జరుగు తున్నాయి. అందువల్లనే వత్యులు జవరత్‌గా ఇట్టి అభిప్రాయాలు వెలిబుచ్చుతున్నారు. ఇటువంటి దుర్వినియోగాలు పోకీసుకు వుంటే సవరించడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎస్. ఆర్. దాట్ల : 1964 నుంచి శాసనసభ్యులకు సమితులలో ఓటింగుహక్కు యిస్తామంటున్నారు. 62 నుంచి ఎందుకు యివ్వకూడదో చెప్పాలని కోరుతున్నాను.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి : అధ్యక్ష, గౌరవసభ్యులు చాల ప్రశ్నలు అడిగారు, వీటన్నిటికి విడివిడిగా సమాధానం చెప్పాలంటే చాలా శ్రమ పట్టుతుంది. వెంకన్నగారు ఎన్‌లార్జ్‌మెంట్ ఆఫ్ ఎలక్టొరల్ కాలేజీ గురించి చెప్పారు. వారి ఆమెండుమెంటుకూడా వున్నది. డిస్సెంట్‌నోట్ కూడ వున్నది. అది స్వతంత్రపార్టీ నాయకులు పరశురామ నాయుడుగారిది. జీపులలో మనుషులను తీసుకు పోతారంటున్నారు; అయితే 300 మందిని బస్సులలో మోసుకుపోరు అనే నమ్మకం ఏమిటి? లారీలలో రైసెన్సులు లేకుండాకూడ మోసుకు పోవచ్చు. అందువల్ల మనస్థత్వంలో మార్పు రావాలి. అసలు రోగం వేరే వున్నదని మనవి చేస్తున్నాను.

ఎక్స్‌పర్ట్స్‌ను పంచాయితీ సమితి పిలుచుకుంటే బాగుంటుంది. అధ్యక్షునికి అట్టి అధికారం యిస్తే ఎవరంటే వారిని పిలుస్తారేమో అంటున్నారు. ట్రాన్స్‌ఫర్సు విషయంలో జనరల్ బాడీలో పెట్టి చేయాలనడం బాగాలేదు. జిల్లా పరిషత్తు చైర్మన్ను, సమితి ప్రెసిడెంటు చేసే బదులు జనరల్ బాడీయే ఆ పని చేయాలన్నారు. అయితే, టీచర్సు పీరి చుట్టూ తిరగడమే కాకుండా అందరి సభ్యుల చుట్టూ తిరగడం—అంతా గోలగా వుంటుంది. ఏ పంచాయితి సమితి ప్రెసిడెంటు అయినా తన అల్లుడినో, చుట్టాన్నో పిలిచి ఎక్స్‌పర్ట్ అంటే అది అతని పిచ్చితనం బయటపెట్టుతుంది తప్ప మరేమీకాదు. అట్లా ఒకటి రెండు సార్లు పిలిచిన తరువాతనైనా బుద్ధికి వస్తుంది కాని అటువంటిది జనరలు బాడీలో పెట్టడం భావ్యం కాదు, సాధ్యం కాదు.

కమిటీలలో రికార్డ్సుకు యాక్సెస్ వుండాలని వెంకటరావుగారు చెప్పారు. Sec. 20 లో "The Panchayat Samithi or a Standing Committee thereof may at any time require the Block Development Officer to furnish any document in his custody. The Block Development officer shall comply with every such request unless in his opinion immediate compliance thereof would be prejudicial to the interests of the Panchayat Samithi and to the general public..." అని వుంది.

స్టాండింగు కమిటీలో కూర్చున్నప్పుడు బిల్ సరిగా లేదు, మైనరు ఇరిగేషను వర్క్సు జరగలేదు, రోడ్డు పని తక్కువ అయింది, బిల్డింగు పని తక్కువ అయింది అనేది ఏమైనా వస్తే ఏ కండిషన్సులో, ఏ టరమ్సులో బిల్లుల్ని ఎట్లా చేశారు. మూవర్ బైఅరుది తప్పా, విలేజి పటేలుది తప్పా, కంట్రాక్టరుది తప్పా అనేది చర్చించేటప్పుడు

కావలసిన రికార్డు తెప్పించి చూడడానికి వీలుంటుంది. ప్రతి సభ్యుడు ఎప్పుడంటే అప్పుడు తాను ఆఫీసులో రికార్డు చెక్‌చేసే అవకాశం ఉండాలని వారంటున్నారు. స్టాండింగు కమిటీ సభ్యులకు అట్టి అవకాశం వుంది. సమిష్టిగా చేసుకుంటే మంచి సాంప్రదాయ మవుతుంది కాని అందరూ ఆఫీసులకుపోయి యీ రికార్డు కావాలి ఆ రికార్డుకావాలి అంటే బాగుండదు. అసెంబ్లీ సభ్యులు కూడ రికార్డు అవసరమైనప్పుడు, యిక్కడ కమిటీలముందుకు ఆఫీసరులను పిలిచి, డాక్యుమెంట్సు తెప్పించు కొనే అధికారం వుంది. అదే ధోరణిలో పంచాయితీ సమితులలో కూడ వుంటే పరిపోతుందని నేనను కుంటున్నాను. ఎం. ఎల్. ఏ లకు ఒక ఓటుకంటె ఎక్కువ వుండాలన్నారు. ఈ ఓటింగు— ప్రిరోగెటీవ్ ప్రత్యేకంగా యివ్వడం జరుగుతోంది. జిల్లా పరిషత్తులలో వుండే వారికి కూడ వుంటుంది. పార్టిస్ పేట్ చేయవచ్చు.

కో—ఆప్షనులో వచ్చిన సభ్యులకు ఓటు అధికారమునకు సంబంధించి కొండయ్యగారు చెప్పినదానితో నేను ఏకీభవించ లేకుండా వున్నాను. భార్యనుతెచ్చి మెంబరుగాచేసి పంచాయితి సమితి ప్రెసిడెంటుగా అయినట్లు వారికి అనుభవం వుంటే వుండవచ్చు కాని అది ఎక్స్‌ప్లెన్ కాని రూలుకాదు. కో—ఆప్ట్ అయిన తరువాత హరిజనులు, స్త్రీలు మున్నగు వారు—ఓటుహక్కు యివ్వము అంటే యిక్కడవుండే స్త్రీలు ఏమంటారోకూడ కొండయ్యగారు ఆలోచించినట్లు లేదు. దురుపయోగం చేసే అవకాశం ప్రతిచోట వుంటుంది. కాని కొన్ని కవ్వెన్షన్స్ వుంటాయి. వాటిని కర్టియల్‌చేసి కర్బ్ చేయడం అవసరమను కుంటాము.——

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు——

మిస్టర్ స్పీకర్ : ఆమెండుమెంటు వచ్చిన సందర్భములో చెప్పవచ్చుగాని 20 మంది ఒకసారి వందేహాలు వెలిబుచ్చితే అందరికీ వరుసగా సమాధానాలు చెప్పాలంటే అసాధ్య మౌతుంది.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : అందరూ raise చేసిన ఒక విషయానికి సమాధానంలేదు. కాపసనభ్యులకు వోటింగ్‌హక్కు ఇవ్వడం అనే విషయమై అంగీకరించబడింది. 1964 మంచి అనే బదులు ఈ బిల్లు పాస్ అయినప్పటినుంచి ఇవ్వకూడదా అనేది ప్రశ్న. దానికి జవాబురాలేదు. వోటింగుహక్కు విషయమైకూడా 1964 వరకు ఎందుకు వాయిదా వేయాలి ?

శ్రీ కె. ఎమ్. వెన్నారెడ్డి : దానిని అంగీకరిస్తున్నాము.

Mr. Speaker : The question is :

"That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1962, as reported by the Regional Committee, be read a second time."

The motion was adopted.

Mr. Speaker: There are 59 amendments—54 given notice of by Members and five given notice of by the Government.

I will read all the amendments if the Members are moving their amendments to all the clauses. Such of those Members who want to move their amendments can move. I am only suggesting it to save time. After moving all the amendments, clause by clause discussion will be taken up. Such of those Members who want to speak on their amendments, can do so.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : ఒక్కొక్క క్లాజు, దానిపైవచ్చిన సవరణలు ఒకదాని తరువాత ఒకటి తీసుకుంటే వీలుగా ఉంటుంది. అంతేకాకుండా ప్రభుత్వం move చేసే amendments కొన్ని ఉన్నాయి. అవి ఒప్పుకుంటే కొన్ని అమెండుమెంట్సును move చేయవలసిన అవసరమే ఉండదు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : రూల్సు అనుసరించి clause by clause వోటింగు తీసుకోవలసివుంది. ప్రతిక్లాజుకు అమెండ్‌మెంట్సు మీద, తరువాత క్లాజు మీద వోటింగు తీసుకోవలసి ఉంటుంది. మరల ఎట్లాగు అమెండుమెంట్సు పైన క్లాజులపైన వోటింగు తీసుకోవలసి ఉంటుంది. అందువల్ల మొదటనే అన్ని amendments move చేయడం సరియైన పద్ధతి కాదేమోనని నా మనవి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : న్యాయంగా ఏ అమెండ్‌మెంటుకు ఆ అమెండ్‌మెంటు చర్చకు పెట్టాలి. కాని మనం ఒక convention పెట్టుకున్నాము. ఒక క్లాజుమీద వచ్చిన amendments అన్నీ ఒకేసారి move చేసి వాటిపై చర్చ అయిన తరువాత వాటిని క్లాజును వోటుకు పెడుతున్నాము. కొన్ని amendments పాసు అయితే తరువాత కొన్నింటిని move చేయవలసిన అవసరమే ఉండదు. Blanket గా అన్నీ ఒకేసారి తీసుకోవడం సరియైనది కాదను కుంటాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : అన్ని ఒకేసారి move చేయడంవల్ల confusion వస్తుంది.

Mr. Speaker: The consensus of opinion is that each Clause should be taken up seperately after moving the amendments for each Clause.

So we take up Clause 1 and the preamble towards the end.

Clause 2.

Mr. Speaker: The question is:
"That Clause 2 do stand part of the Bill."
The motion was adopted.
Clause 2 was added to the Bill.

Clause 3.

Sri T. K. R. Sarma: Mr Speaker, Sir, I beg to move'

"Omit sub-section (b) of Section 4 (1) (i) of the principal Act."

"Omit sub-section (ii) of Section 4 (1) of the Principal Act."

"Omit the Second Proviso in sub-clause (b) of Clause 3:
"Omit sub-section (2) of Section 4 of the Principle Act."
Mr. Speaker: Amendment moved.

Smt. A. Kamala Devi: Mr. Speaker, Sir, I beg to move:

For section 4 of the Principle Act substitute the following:

"The Panchayat Samithi shall consist of the members chosen by direct elections by the voters of the Legislative Assembly Constituencies from the Electoral circles in the Samithi Area by delimiting by Government so however that there be one member for every five thousand of the population wherein one woman, one scheduled caste and scheduled tribe representatives will be elected in the reserved seats."

For section 4 of the Principle Act, substitute the following:

"The Panchayat Samithi shall consist of the Presidents or Sar-Panchs of the Village Panchayats in the area and the Presidents shall be elected directly by all the voters of the Legislative Assembly Constituency."

"Delete sub-sections (d) and (e) of Section 4 (iii) of the Principal Act."

Mr. Speaker: Amendments moved.

Sri P. Narayana Reddy: Mr. Speaker, Sir, I beg to move:

In the proviso to sub-clause (iii) of clause 3 after the words "shall be the member of the Panchayat Samithi", insert the words "and of the Standing Committee thereof.."

Mr. Speaker: Amendment moved.

Smt A. Kamaladevi : Mr. Speaker, Sir, I beg to move :

For Section 4 of the Principal Act substitute the following :

" The Panchayat Samithi shall consist of the members chosen by the members of the Panchayats in the Samithi Area."

Mr. Speaker : Amendment moved.

Sri P Subbaiah : Mr. Speaker, Sir, I beg to move :

For item (d) in Clause (v) of Section 4 (1) in Clause 3, substitute the following :

" (d) one person interested in rural development;

(e) one representative of a Co-operative Society functioning in the block."

Mr. Speaker : Amendment moved.

Sri A. Venkateswara Rao : Mr. Speaker, Sir, I beg to move :

For item (d) in Clause (v) of Section 4 (1) in Clause 3, substitute the following :

"(d) one person interested in rural development,

(e) one member representative of a Co-operative Society functioning in the Block duly elected by the Society."

Mr Speaker : Amendment moved.

శ్రీ ఎ వెంకటేశ్వరరావు : Clause 3 కి Principal Act లోని దానికి amendment యిచ్చాము. దానిని press చేయడంలేదు. ఇప్పుడున్న Clause 3 కి ఒక amendment యిచ్చాను. Co-option కి సంబంధించి "2 persons interested in rural development " అన్నారు. దానికి "one person interested in rural development and one representative of the co-operative society functioning in the block" అని amendment ఉంది. దానికి నా సవరణ ఏమంటే one representative of the co-operative society functining in the block duly elected by the society అని. Co-operative movement దినదినం వృద్ధి అవుతోంది. Co-operative representative తప్పనిసరిగా సమితి లెవెల్‌లో ఉండాలి. Rural development పేరుతో ఒకరురావడానికి అవకాశంఉంది. కాని ప్రత్యేకంగా co-operative representative రావడానికి అవకాశం ఉండదు. ఇద్దరు సభ్యులకు తప్పనిసరిగా distinction ఉంది. ఆసొసైటీని ఎన్నుకోవాలి పంచాయతీ సమితీలో మెంబరును ఎన్నుకునే జనరల్‌బాడీ ఉంటుంది. ఆవిధముగా true representative of the co-operative society రావడానికి అవకాశం ఉంటుంది కాబట్టి దీనిని మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను.

Sri T. K. R. Sarma :

Clause 4 (i) (b) : In the case of a superseded or a dissolved panchayat or town committee, the District Collector shall nominate a person residing in the area within the jurisdiction of such panchayat or town committee to be the member representing such area;

Clause 4 (ii) : In case a panchayat or a town committee has been constituted but no president or sarpanch of such panchayat or president of such town committee has been elected, or in case a local area or a town has been duly notified for constituting a panchayat or a town committee but the constitution of such panchayat or town committee has not been completed, one person residing within the local limits of such panchayat, local ara or town, as the case may be, nominated by the District Collector to be the member representing such panchayat, local area or town. Provided that where before such nomination the members of such panchayat or town committee have been electedthe District Collector, may in his discretion, perfer to nominate such person from among such [illegible]:

ఈ రెండింటినీ omit చేయాలని ఒక amendment యిచ్చాను. ఇంతకు ముందు మంత్రిగారు మాట్లాడుతూ ఓటు విషమైపెప్పారు. ఎన్నికలలో పంచాయతీబోర్డు ప్రెసిడెంటుని ఏ విధముగా తీసుకువెళ్ళి పంచాయతీసమితికి ప్రెసిడెంటు ఎలక్షన్లు జరిగినవో చెప్పారు. ఈసందర్భంలో కలెక్టరుగారు నామినేట్ చేసేపద్ధతి ఒకటి ఉంది. ఆ అధికారాన్ని దుర్వినియోగం చేసుకొని, ఒకవేళ ఎన్నికలు జరిగేటప్పుడు సగం అటుసగం యిటువచ్చిన సందర్భంలో అధికారంలో ఉండేపక్షంవారు వారికి కావలసినవారిని నామినేటు చేయించుకునే అవకాశం ఉంది ఆ అవకాశాన్ని కలిగించవలసిన ఆవశ్యకంలేదని మనవి చేసుకుంటున్నాను. కలెక్టరు అటువంటి స్థలాలలో నామినేట్ చేయడంద్వారా వచ్చేఅతడు voting లో participate చేసేపద్ధతి ఏమీ బాగుగా లేదు. నా సవరణను ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య : Clause 3 లో "one person interested in the rural development, one representative of the co operative societies in the block area." అని సవరణ యిచ్చాను. ఇప్పుడు దేశంలో దాదాపు 99% కో-ఆపరేటివు ఉద్యమం క్రింద ఉన్నప్పుడు బ్లాకు ఏరియాలో ఉండే కో-ఆపరేటివు సొసైటీలకు అన్నిటికి కలిపి ఒక representative ఆయినా లేనపుడు ఆ ఉద్యమాన్ని ఏవిధముగా అభివృద్ధిలోకి తీసుకు వస్తామో అర్థం కావడం లేదు. కో-ఆపరేటివు ఇనస్పెక్టరు ఎక్స్‌పెన్షన్ ఆఫీసరుగా ఉండగా కో-ఆపరేటివు ప్రతినిధి లేకపోతే ఆ ఆఫీసరు పని అంత బాగా జరగదు. అందుచేత తప్పకుండా సహకారసంఘాల ప్రతినిధి ఉండితీరాలి. దానిని గురించి శ్రద్ధగా ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా లిస్టులో 26, 27 సవరణలను ప్రతిపాదిస్తున్నాను. దీనిలో రెండు మూడు alternatives యిచ్చినవి యున్నాయి. 26 వ సవరణలో direct elections ఉండాలని చెప్పాను. 27 వ సవరణలో వర్‌పంచ్‌లను మెంబర్లుగా తీసుకొని ప్రెసిడెంటుకిమాత్రం డైరెక్టు ఎలక్షను పెట్టాలని చెప్పాను.

" The Panchayat Samithi shall consist of the members chosen by direct elections by the voters of the Legislative Assembly Constituencies from the electoral circles in the Samithi area by delimiting by Government so however that there be one member for every five thousand of the population wherein one woman, one scheduled caste and scheduled tribe representatives will be elected in the reserved seats."

"The Panchayat samithi shall consist of the Presidents of Sur Panches of the Village Panchayats in the area and the

Presidents shall be elected directly by all the voters of the Legislative Assembly Constituency."

అన్నిటికంటె ప్రధానముగా ఒకటి మనవి చేయదలచుకున్నాను. డైరక్టు ఎలక్షన్సు పెట్టడం చాలా అవసరం. దానిమీద ఒకరు చెప్పారు. డైరెక్టు ఎలక్షన్సువల్ల ఏమి వస్తుందని మైసూరు ఉదాహరణ చెప్పారు. మైసూరులో అధికారాలు యివ్వకపోవడం వేరు, Franchise వేరు. కొన్నిచోట్ల direct elections ఉన్నచోట అధికారం లేకుండా పోతాయి. Indirect franchise ఉన్నచోట్ల అధికారాలు ఎక్కువ ఉంటాయి. ఒకదానికి ఒకటి వైరుధ్యం ఉందనుకోవడం పరికాదు. మైసూరు సభ్యులు ఎక్కువ అధికారాలు కావాలని పోట్లాడుతారు. తెచ్చుకుంటారు. Indirect elections యొక్క ప్రాశస్త్యాన్ని అంగీకరించి వారి వాదన ఒప్పుకుంటే మనకంటె కౌన్సిల్‌కి ఎక్కువ అధికారాలు యివ్వాలంటే న్యాయంకాదు, ఎవరూ అంగీకరించరు. Indirect elections హక్కులు యివ్వడానికికాదు. రెండవది, integrated panchayat system ను అవలంబిస్తున్నాము. పంచాయత్‌రాజ్‌లో పంచాయతీ, పంచాయతిపైన సమితి, సమితిపైన జిల్లాపరిషత్తు ఆట్లా ఉంటాయి. కనుక పంచాయతి ప్రెసిడెంటు సమితిలో ఉంటే బాగా ఉంటుంది. continution ఉంటుంది అన్నారు, పంచాయితీ ప్రెసిడెంట్లను మెంబర్లుగా తీసుకుంటే వరిపోతుంది. ప్రజలకు సంబంధించి ఉంటుంది కనుక ప్రెసిడెంటును డైరెక్టుగా ఎన్నుకోవడానికి అవకాశం యివ్వండి. ఈ మాట బల్వంతరాయ్ మెహతా కమిటీవారు చెప్పారు. ఇతరులు చెప్పారు. Franchise ఎంత narrow గా ఉంటే corruption అంత ఎక్కువగా ఉంటుంది. Franchise ఎంత widen అయితే corruption అంత తగ్గుతుంది. System లో ఉన్న corruption తీసివేయడానికి వీలులేదు. పార్లమెంటు ఎన్నికలలోనే corruption జరుగుతున్నాయని cases రాలేదు కాని వింటున్నాం. ఎవరి భార్యపేరు వారికి తెలుస్తుంది రెండవవారికి చెబితే సిగ్గుగా ఉంటుందనే పద్ధతిలో వ్యవహారం చేసుకుంటున్నాం. Corruption ఒకటే ప్రధానం కాదు. అందువల్ల adult fanchise అడిగాం. Extended franchise ఉండవలసిన అవసరముంది కనుక ఆ విధముగా చేయాలని కోరుతున్నాను.

Mr. Speaker : Some confusion has set in. Some members have given notice of amendments to the Sections in the principal Act. Some have given amendments to the clauses in the Bill. They are incorporated here as given by the hon. Members. I shall repeat them as they are. Mr. Vavilala Gopalakrishnayya, has given amendment to Section 4 of the Principal Act.

The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1962

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య : Clause 3 చదవండి. Amendment to sec. 4 అని వుంది. అందువల్లనేను క్లాజు అని చెప్పాను. Heading clause 3 అని పెడుతున్నారు. Details అన్నీ section 4 లో పెడుతున్నారు. ఆ contents అన్నీ ఈ clause మీదేకదా?

Mr. Speaker : They come only under clause 3, but some members while giving the notice of amendments, gave amendments to the Section.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : ఈ బిల్లు అంతకీ ఈ క్లాజు చాల ముఖ్యమైనది. పంచాయితీ సమితి ప్రెసిడెంటుయొక్క ఎన్నికల ప్రధానమైన విషయము Indirect election వల్ల జరిగే అనర్థకాలు 3 సంవత్సరాలనుంచి మన అనుభవములో చూస్తూన్నాము. పంచాయితీ ప్రెసిడెంట్లు అంతా సమితి ప్రెసిడెంటును ఎన్నుకోవాలి. దీనివల్ల electoral college చిన్నది అయి అనేక అనర్థకాలకు దారి తీస్తున్నది. Democratic decentralisation proper గా అమలు జరగడములేదని తెలుస్తున్నది. సమితిలోవున్న ఓటర్లుద్వారా ఈ సమితి ప్రెసిడెంటు ఎలక్షన్ జరిపించాలని గత పారి చెప్పాము. ఇప్పుడు ఆ direct election వుండాలని కోరుతున్నాము. Franchise ఎంత wide గా వుంటే అంత proper గా ఎన్నికలు జరవడానికి వీలుంటుంది. సమితి ప్రెసిడెంటు ఎన్నికకొరకు ఒక పంచాయితి ప్రెసిడెంటు 28 వేల రూపాయలు ఖర్చు పెట్టి కొనిన పరిస్థితి వచ్చినట్లు మంత్రిగారు చేపిన ప్రకటన పత్రికలలో చూశాము. ఇటువంటివి అనేక సమితులలో జరుగుతున్నవి, కాబట్టి దీనిలో మార్పులు రావాలి. దీనిని మంత్రిగారు ఒప్పుకోవాలని కోరుతున్నాము. ఇది కాకపోతే పంచాయితీ సభ్యులందరుకలిసి సమితి ప్రెసిడెంటును ఎన్నుకొనే పద్ధతిఅయినా తీసుకొని రావాలని మనవి చేస్తున్నాను కాబట్టి indirect elections ను మానుకోవాలని కోరుతున్నాము. ఈ Principle ను మంత్రిగారు అంగీకరిస్తే amendment రూపములో అయినా తీసుకొని రావచ్చునని కోరుతున్నాను.

శ్రీ జి.సి. వెంకన్న : Direct elections ను implement చేయడము కొంచెము కష్టము అని మంత్రిగారు చెప్పారు—అనుకోండి నేనుకూడ వారితో ఏకీభవించాను కాని Corruption మనిషియొక్క Character పైన ఆధారపడి వుంటుంది. అది ఎప్పటికీ పోదని చెప్పారు.

మిస్టర్ స్పీకరు : ఒక విజ్ఞప్తి, దీనిపైన నిన్నటినుంచి చర్చ జరుగుతున్నది. చర్చ సందర్భములో వారి వారి అభిప్రాయాలు చెప్తూవచ్చారు. దానికి మంత్రిగారు సమాధానము చెప్పారు. కాబట్టి కొత్తవిషయాలేమైన ఉంటే, ఇదివరకు [illegible] వున్న విషయాలుంటే ప్రస్తావనచేస్తే బాగుంటుంది.

శ్రీ జి. పి. వెంకన్న : Electoral college ని కొంచెము widen చేస్తే corruption కొంచెము తగ్గేదానికి వీలుంటుందని కోరుతున్నాము.

శ్రీ కె. యల్. నరసింహారావు : ఒకసారి చెప్పితే అర్థము చేసుకోలేనివారు 4 సార్లు ఆయినా చెపితే అర్థముచేసుకొంటారేమో అని.

మిష్టర్ స్పీకర్ : ఒకసారి చెప్పినపుడు అర్థముచేసుకోలేని వారికి 10 సార్లు చెప్పినా ఉపయోగములేదు.

Dr. M. Chenna Reddy: It is giving a compliment to my deligence and also a compliment to the member's deligence.

Sri P. Narayana Reddy: "Provided that such member of the Legislative Council shall be a member of only one Panchayat Samithi in such district; and where he is a registered voter in any block in such district, he shall be a member of the Panchayat Samithi of only that block; but if he is not a registered voter in any block in the district, he shall be a member of only one Panchayat Samithi of his choice in such district." అని అన్నారు, ఉదాహరణకు నా నియోజకవర్గములో 3 సమితులున్నవి. మొదట ఒక సమితి choose చేసుకొనడము జరుగుతుంది. మధ్యలో ఆ ప్రెసిడెంటుపోతే మరల election జరుగుతుంది అనుకోండి అప్పుడు ఆ సమితిలో cancel చేసుకొంటే ఇంకొకచోట అవకాశం కల్గించవచ్చుననే మాదిరిగా ఇక్కడ కనబడుతోంది. కాబట్టి ఇది clear గా చెప్పాలని కోరుతున్నాను.

డా. యమ్. చెన్నారెడ్డి : అధ్యక్ష తమరు చెప్పినట్లు కొత్తవిషయాలు ఏమీ చెప్పలేదు. జాగ్రత్తగా ఆలోచనచేసి దీనికి సంబంధించిన వివరాలు వేమ మనవిచేశాము. కాబట్టి గౌరవసభ్యులు వారి అమెండు మెంట్సును ఉపసంహరించుకోవాలని ప్రార్థిస్తున్నాము.

Mr. Speaker: The question is:

"Omit sub-section (b) of Section 4 (1) (i) of the Principal Act."

The amendment was negatived.

Mr. Speaker: The question is:

"Omit sub-section (ii) of Section 4 (1) of the Principal Act."

The amendment was negatived.

Mr. Speaker: The question is:

"Omit the second proviso in sub-clause (b) of Clause 3"

The amendment was negatived.

Mr. Speaker: The question is:

"Omit sub-section (2) of Section 4 of the Principal Act."

The amendment was negatived.

Mr. Speaker: The question is:

" The Panchayat Samithi shall consist of the Presidents or Sir-Panches of the village Panchayats in the area and the Presidents shall be elected directly by all the voters of the Legislative Assembly constituency."

The amendment was negatived.

Mr. Speaker: The question is:

"Delete sub-sections (d) and (e) of section 4 (iii) of the Principal Act."

The amendment was negatived.

Mr. Speaker: The question is:

"In the proviso to sub-clause (iii) of clause 3 after the words "shall be the member of the Panchayat Samithi" insert the words "and of the Standing Committees thereof."

The amendment was negatived.

Mr. Speaker: The question is:

For Section 4 of the Principal Act substitute the following:

"The Panchayat Samithi shall consist of the members chosen by the members of the Panchayats in the Samithi area."

The amendment was negatived.

Mr. Speaker: The question is:

For item (d) in Clause (v) of section 4 (i) in Clause 3, substitute the following:

"(d) one person interested in rural development.

(e) one representative of a co-oprative society functioning in the Block".

The amendment was negatived.

Mr. Speaker : The question is

For item (d) in clause (v) of Section 4 (1) in Clause 3, substitute the following :

"(d) one person interested in rural development.

(e) one member representative of a Co-operative Society functioning in the Block duly elected by the Society".

The amendment was negatived.

Mr. Speaker : The question is :

For section 4 of the Principal Act substitute the following :

